# మనం
## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం - 8 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 12


## నేర పంథా కొనసాగితే...చట్టం గట్టిగా పని చేస్తుంది



- జిల్లా ఎస్పీపి.జగదీష్,
- బౌండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడిన రౌడీషీటర్‌పై గుత్తి పోలీసులు కఠిన చర్యలు
- బౌండోవర్ సమయంలో ఇచ్చిన ష్యూరిటీ అమౌంటు కట్టించేలా పోలీసుల చర్యలు

**అనంతపురం ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** గుత్తి మండలం , గుత్తి టౌన్ కు చెందిన మాతంగి రాము (42) పై రౌడీషీట్ ఉంది. ఇతను 2020 నుండీ మొత్తం 09 నేరాలకు ఒడిగట్టాడు. వివిధ నేరాలకు పాల్పడుతూ ప్రజాశాంతికి భంగంకలిగిస్తాడేమోఅని అనుమానంతో ముందస్తు చర్యలులో

మిగతా 2లో

## వైద్య విద్యతో పాటు సేవా బావం పెంపొందించుకోవాలి



- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు
- చంద్రబాబు కృషితోనే అనంతకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చింది
- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- ప్రభుత్వ వైద్య కళాశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**అనంతపురం, ఫిబ్రవరి 07 మనం న్యూస్ ప్రతినిధి:** వైద్య విద్యతోపాటు విద్యార్థులు సేవాబావాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు.చంద్రబాబు నాయుడి కృషితోనే అనంతపురానికి ప్రభుత్వ మెడికల్ కళాశాల వచ్చిందని అనంతపురం



అర్బన్ఎమ్మెల్యేదగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలోని సెంట్రల్ హాల్ లో శనివారం నిర్వహించిన కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ పైలాన్ కు మంత్రి, ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో ప్రారంభమైనకళాశాల తొలి బ్యాచ్‌ను స్మరించుకుంటూ, గత 25 ఏళ్లుగా వైద్య విద్యా రంగంలో కళాశాల అందిస్తున్న సేవలను ప్రశంసించారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, సమర్థులైన వైద్యులను తయారు చేయడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అనేక మంది పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో సేవలందిస్తూ కళాశాల ప్రతిష్ఠను పెంచుతున్నారని అభినందించారు.వైద్య విద్యార్థులకు

మిగతా 2లో



# మితిమీరిన గుత్తాధిపత్యం






- సింగనమల మండలం నాయనవారి పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా తారు రోడ్డు నిర్మాణం
- సొంత పొలాల వైపు ప్రభుత్వ నిధులతో రోడ్డు వేయించుకున్న టిడిపినాయకుడు గుత్తాఆదినారాయణ
- అభ్యంతరం తెలిపితే బెదిరిస్తున్నాడు అంటున్న గుడ్డుమర్రి గురువర్ధన్

**అనంతపురం ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** సింగనమల నియోజకవర్గం సింగనమల మండల పరిధిలోని నాయనవారి పల్లి గ్రామంలో టిడిపి నాయకుడు గుత్తా ఆదినారాయణ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ తారు రోడ్డు నిర్మాణాన్ని రూటు మార్చి ఆయన పొలాల వైపు మళ్లించుకున్నాడని అదే గ్రామానికి చెందిన గుడ్డుమర్రి గురువర్ధన్ అనే యువకుడు ప్రజా సమస్యల పరిష్కార వేదికల ఫిర్యాదు చేయడం టిడిపి నాయకుల అధికార దుర్వినియోగానికి

సింగనమల నియోజకవర్గం, సింగనమల మండలం నాయునవారి పల్లి గ్రామంలో ప్రజల సౌకర్యం కోసం మంజూరైన తారు రోడ్డును అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయుకుడు గుత్తా ఆదినారాయుణ తన పొలాల వైపు మళ్లించుకున్నాడని అదే గ్రామానికి చెందిన గుడ్డుమర్రి గురువర్ధన్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేయుడంతో గుత్తా ఆదినారాయుణ తనను బెదిరిస్తున్నాడని గుడ్డుమర్రి గురువర్ధన్ తెలిపాడు. గ్రామస్తులు, ప్రజల సౌకర్యం కోసం మంజూరైన ప్రాంతంలోనే తారు రోడ్డు పనులను చేపట్టాలని గురువర్ధన్ కోరుతున్నాడు.



మిగతా 2లో

## బాల్యవివాహాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలి



**పుట్టపర్తి ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** సమత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై జిల్లా స్థాయిలోశనివారం విస్తృతంగా అవగాహన కల్పించడం కోసం రూపొందించిన బాల్య వివాహ విముక్తి రథంను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ శ్యాం ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి భారత దేశంలో బాల్యవివాహాలు జరగకుండా చేసి బాల్య వివాహ రహిత భారతదేశాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రజలు, విద్యార్థులు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ యుద్ధ ప్రాతిపదికన విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సమత స్వచ్ఛంద సంస్థ ఈ ప్రచార రథము ద్వారా శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రచారం చేయడానికి సంకల్పించడం హర్షనీయం అన్నారు. భారత దేశంలో బాల్యవివాహాలు జరుగుతున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం 6వ స్థానంలో ఉంది. వీటిని తగ్గించి బాల్య వివాహరహిత శ్రీ సత్యసాయి జిల్లాగా అందరం కలిసి రూపొందించుకుందామని తెలిపారు. 18 సంవత్సరముల లోపు బాలికలను బడిలోనే ఉంచి చదువు కొనసాగించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా బాల్యవివాహం జరుగుతున్నట్లు ఎవరికైనా సమాచారము ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కు, పోలీసు వారి 112 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని, అదేవిధంగా బాల్యవివాహాల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేకమైన రక్షణ యంత్రాంగాలు ఉన్నాయి.ఆ రక్షణ యంత్రాంగాలను ప్రతి ఒక్కరు తెలుసు కొని వాటిని ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ బాల్యవివాహాలను నివారించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా

మిగతా 2లో



# మితిమీరిన గుత్తాధిపత్యం



అర్ధం పడుతోంది. నాయనవారిపల్లి గ్రామానికి చెందిన గొడ్డుమర్రి గురువర్ధన్ బీటీ రోడ్డు కోసం చివరి సారిగా 04-05-2025 పీజీఆర్ఎస్ లో అర్జీ పెట్టాడు. పీజీ ఆర్ఎస్ ఫిర్యాదుకు ఏటీపీ 20250504139 నంబర్ కేటాయించబడింది. అనంతరం నాయనవారి పల్లి నుంచి ఆనందరావుపేటకు బ్లాక్ తారు రోడ్డు మంజూరు అయింది. 2 కోట్ల 50 లక్షల రూపాయలతో తార్ రోడ్డు మెయిన్ రూట్ ఎస్టిమేషన్ తో రోడ్డు కొలతలు వేయించారు. కానీ అదే తార్ రోడ్డును వేరొక ప్రదేశంలో రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్నారని గురువర్ధన్ తెలిపాడు. ప్రజలకు అనుకూలమైన దారి మెయిన్ రూట్ కొట్టాలలో దారి నుంచి తారు రోడ్డు వేయకుండా సొంత పొలాల వైపు నుంచి గుత్తా ఆదినారాయణ రోడ్డు మళ్ళిస్తున్నాడని తెలిపాడు. నరసింహ స్వామి గుడి, గంపమల్లయ్య స్వామి గుడికి వెళ్లడానికి అనుకూలమైన ఇక్కడ మంజూరు అయినటువంటి రోడ్డును గుత్తా ఆదినారాయణ తన సొంత పొలాలు అనగా వ్యవసాయ భూములు రాగిడి నేల వైపు నుంచి రోడ్డు మళ్ళించాడని గురువర్ధన్ వివరించాడు. గుత్తా ఆదినారాయణ తారు రోడ్డు పనులను ఆయన పొలాల వైపు చేయించడంతో 2.50 కోట్ల రూపాయల ప్రజాధనం వృధావుతోంది. గత సంవత్సరాల నుంచి గుడ్డుమర్రి గురువర్ధన్ రోడ్డు మంజూరు అవ్వడం కోసం అర్జీలు ఇస్తూనే ఉన్నాడు. రోడ్డు మంజూరైన అనంతరం నాయనవారిపల్లి గ్రామంలో గుత్తా ఆదినారాయణ రాంగ్ రూట్ లో సొంత పొలాలకు రోడ్డు వేయించు కోవడం అధికార దుర్వినియోగానికి అద్దం పడుతోంది. గుత్తా ఆదినారాయణ ప్రజలకు ఉపయోగం లేకుండా రోడ్డు దుర్వినియోగం చేస్తున్నాడు.అంతేకాకుండా ఫిర్యాదు చేశామని తమపై దౌర్జన్యం చేస్తున్నాడని గుడ్డుమర్రి గురువర్ధన్ తెలిపాడు.

# నేర పంథా కొనసాగితే..

# చట్టం గట్టిగా పని చేస్తుంది

భాగంగా ఇతను సత్ప్రవర్తనతో కొనసాగేందుకు గుత్తి మండల తహశీల్దార్ ముందు బౌండోవర్ చేయించాము. ఆ సందర్భంగా రూ. ఒక లక్ష (1,00,000)కు ష్యూరిటీ బాండ్లు ఇచ్చాడు. అయినప్పటికీ ఇతనిలో మార్పు రాలేదు. మళ్లీ పాత పంథా కొనసాగించాడు. గత ఏడాది 3 నేరాలకు పాల్పడ్డాడు. (క్రైం నంబర్ లు 32/2025, 61/2025, 225/2025). ఈనేపథ్యంలో ఇతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుత్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రామారావు, గుత్తి మండల తహశీల్దార్ కు లేఖ రాశారు. దీంతో మాతంగి రాము నుండీ బౌండోవర్ షూరిటీ అమౌంటు కట్టించుకున్నారు.

అరాచకాలు, నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం... "బౌండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ప్రజా శాంతిని భంగం చేసే వ్యక్తులపై పోలీస్ శాఖ ఏ సహనం చూపదు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై తక్షణం కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే చట్టంలోని గరిష్ట శిక్షలను కూడా అమలు చేస్తాం" అని జిల్లా ఎస్పీ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. "చట్టాన్ని ఉల్లంఘించే ప్రతి వ్యక్తి, ఏ స్థాయిలోనైనా ఉన్నా, నిష్పక్షపాతంగా, కఠినంగా చర్యలు ఎదుర్కొంటారు. ప్రజలకు విజ్ఞప్తి...ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. ప్రజా శాంతి భద్రతను భంగం చేసే ప్రయత్నాలు ఎప్పటికీ సహించబడవు". ప్రజా శాంతిని భంగం చేసేవారిపై ఏమాత్రం ఉపేక్షించం. చట్టపరంగా కఠినంగా చర్యలు తప్పవు అని ఎస్పీ పి జగదీష్ తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలపై విద్యార్థులకు అవగహన కార్యక్రమం



**లేపాక్షి ఫిబ్రవరి07 మనంన్యూస్ :** హిందూపురం మహిళ శక్తి టీం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పోలీసుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న పిల్లలపై నేరాలు,మాదక ద్రవ్యాలపై నియంత్రణ,బాల్య వివాహాలు,స్పర్శ మంచి చెడు లపై అవగహన కల్పిస్తూ నిత్యం మీరు ఉన్న ప్రాంతాలలో గాని చుట్టుప్రక్కల గాని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ, పీసీ సోమశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యతో పాటు సేవా బావం పెంపొందించుకోవాలి

వైద్య విద్యతో పాటు సేవాభావం కూడా అవసరమన్నారు. ఈ కళాశాల భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఇందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కృషితోనే 25 ఏళ్ల క్రితం అనంత పురంలో మెడికల్ కళాశాల ఏర్పాటైందన్నారు. ఆ తర్వాత ఆయన హయాంలోనే పీజీ సీట్లు కూడా వచ్చాయన్నారు. ఈక్యాంపస్ సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ ఆసుపత్రికి అను బంధంగా ఉండటం వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ఆ తర్వాత 2014లో పీజీ సీట్లు కూడా వచ్చాయన్నారు. 25 ఏళ్ల పాటు దినదినాభి వృద్ధి చెందుతూ అనేక అవార్డులు సాధించే విధంగా కళాశాల మారిందంటే.. ఇక్కడ పని చేస్తున్న అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా తమ హయాంలోనే వచ్చిందన్నారు. ఇందులో పేదలకు వైద్య సేవలను అందిం చడం నిజంగా ఒక వరం అన్నారు. అయితే ఇప్పుడు ప్రభు త్వాసుపత్రిలో రోగుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. 3 వేల మంది అవుట్ పేషెంట్లు, 13 వందల మంది ఇన్ పేషెంట్లు ఉన్నారన్నారు. అందుకే దీనిని 13 వందల పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరామ న్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించా లని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలలో అధ్యాపకులు ఇతర స్టాఫ్ 441 మంది ఉండాల్సి ఉండగా.. 308 మంది మాత్రమే ఉన్నారన్నారు. ఇంకా 133మంది సిబ్బంది కొరత ఉందన్నారు. వీటిని భర్తీ చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి రాష్ట్ర మంత్రిని కోరారు. అలాగే నిర్మాణం పూర్తి చేసుకున్న మహిళా హాస్టల్ ను ప్రారంభించడంతో పాటునూతన ల్యాబ్‌నుఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వైద్యులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలి

బాల్య వివాహ నిషేధ అధికారులను నియమిం చింది. ఆ అధికారులకు ప్రత్యేకమైన అధికారాలను కూడా ఇచ్చింది. అ అధికారులకు బాల్య వివాహ సమాచారాన్ని ఎక్కడికక్కడ తెలుపుతూ గణనీ యంగాబాల్యవివాహాలుతగ్గించాలని పిలుపు నిచ్చారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల మాట్లాడుతూ ఈ ప్రచార రథం సేవలను గ్రామస్థాయిలో అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రచార రథం ద్వారా ప్రజలందరూ అవగాహన పొంది బాల్యవివాహాలను నివారించి తద్వారా మాతా శిశు మరణాలను, టీనేజ్ ప్రెగ్నెన్సీలను తగ్గించావాలని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న బాల్య వివాహ నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీ సభ్యుల గురించి అవగాహన కల్పించుకొని బాల్యవివాహాలు జరుగుతుంటే ఆ సమాచారాన్ని ఆ కమిటీ సభ్యులకు కూడా తెలపవచ్చు అని తెలిపారు. సమత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ మా సమత స్వచ్ఛంద సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా మరియు అన్నమయ్య జిల్లాలలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, బాలలపైజరిగే అత్యాచారాల నివారణ కోసం పనిచేయడం జరుగుతున్నదని తెలిపారు. బాల్యవివాహరహిత భారతదేశ నిర్మాణంలో భాగంగా సమత స్వచ్ఛంద సంస్థ శ్రీ సత్యసాయి జిల్లాలో పురోహితులు, మౌల్వీలు, చర్చి పాస్టర్లు, డ్వాక్రా సంఘాలు, పెళ్లికి క్యాటరింగ్ చేసే వారికి, సప్లయర్స్ వారికి, టైలర్లకు, గ్రామస్థాయి ప్రభుత్వ అధికారులకు, పాఠశాలలు, కళా శాలలలో బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై మరియు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి, అందులోని శిక్షల గురించి అవగాహన కల్పిం చడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సువర్ణ , డీఎస్పీ ఇందిర , ప్రభుత్వ వైద్యాధికారిణి మరియు వైద్య సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు, సెక్రటరీ వెంకటేశులు, మనోహర్ నాయుడు, ఉమా శంకర్ రెడ్డి, సమత స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్లు సునీత, శారద, కళావతి తదితరులు పాల్గొన్నారు

# బంజరు భూమి కోసం ఘర్షణ : ముగ్గురు గాయాలు

**ఆత్మకూరు ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** ప్రభుత్వ బంజర భూమి కోసం డీకే తండాకు చెందిన రెండు కుటుంబాల వారు ఘర్షణకు పాల్పడ్డారు ముగ్గురు గాయాలు పాలయ్యారు పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గోరుదిండ్ల గ్రామానికి చెందిన లక్ష్మీదేవి గిరి కిషోర్ అనువారు సర్వేనెంబర్ 902 లో దాదాపు 5 ఎకరాల భూమిని సాగు చేసుకున్నారు మాకు జీవనోపాధి లేకపోవడంతో గత పది సంవత్సరాలుగా ఈ బంజర భూమిని సాగు చేసుకుంటున్నాము ఇందులో సాగుకు పనికిరాని గుట్టలు ఉండడంతో సాగుకు వచ్చేలా జ్వాకు చేసుకుంటున్నారు అయితే ఇదే గ్రామానికి చెందిన మీటే నాయక్ భాషా నాయక్ రమణ నాయక్ కృష్ణా నాయక్ నీలమ్మ కళావతి అనువారు వారు జాకు చేసుకున్న భూమిని మా మాదని 902 సర్వే నెంబర్లోకి మీరు రాకూడదని బెదిరించారు మాకు ఉన్నది ఇదొక్కటేనని ఇది మాది అని కిషోర్ గిరీష్



మీటేనాయక్ కుమారులతో తెలిపారు అయినా వారి మాటలు లెక్కచేయకుండా అనేకమార్లు భూమి వదలాలని బెదిరించారు ఈ నేపథ్యంలోనే శుక్రవారం భూమి కోసం ఘర్షణ పడ్డారు మీటేనాయక్ కుమారులు కిషోర్ గిరీష్ లక్ష్మీ దేవి పై విచక్షణ రహితంగా దాడి చేశారు లక్ష్మీదేవి కిషోర్ గిరీష్ లకు తీవ్ర గాయాల పాలయ్యారు విషయం తెలుసుకున్న బంధువులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు దాడికి పాల్పడిన వారు ప్రభుత్వ బంజర భూమి దాదాపుగా 100 ఎకరాలు పైబడి కబ్జాకో పాల్పడి స్వాధీనం చేసుకున్నట్లు నిజాలు వెలుగులోకి వచ్చాయి అయితే వారి కబ్జాలో ఉన్న పొలంకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు ఇతరులు పేర్లలో ఉన్నట్లు చూపుతున్నాయి 100 ఎకరాలు కబ్జాలు చేసిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకో లేదంటే అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం గా ఉంది పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

బాధితులను సిపిఐ నాయకులు పరామర్శ

గాయాల పాలైన లక్ష్మీదేవి కిషోర్ గిరీష్ లను సిపిఐ ముఖ్య నాయకులు మల్లికార్జున రామకృష్ణ శివ తదితరులు పరామర్శించారు దాడి చేసిన తీరుపై వ్యతిరేకిస్తూ మండిపడ్డారు దాడికి పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇలాంటి దాడులు చేయడం సమంజసం కాదని దాడిని ఖండించారు రెవెన్యూ అధికారులు పోలీసులు ఇలాంటి రౌడీలను భూకబ్జాదారులను ఉపేక్షించకూడదని హితువు పలికారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఎస్ పి కు ఫిర్యాదులు చేస్తామని తెలిపారు

## ఆల్ ఇండియా పెంకాక్ సిలాట్ విజేతలకు బాలకృష్ణ కార్యాలయంలో అభినందనలు

**హిందూపురం ఫిబ్రవరి 07 (మనం న్యూస్) :** ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో జనవరి 28 నుంచి 31 వరకు జరిగిన ఆల్ ఇండియా పెంకాక్ సిలాట్ పోటీల్లో జాతీయ స్థాయిలో విజయం సాధించిన ఎల్ఆర్జి విద్యాలయ విద్యార్థులు కెమణి తేజ, షఫీవుద్దీన్ లను హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శివీరయ్య, బాలాజీలు అభినందనలు తెలిపారు. కోచ్ ప్రవీణ్ కుమార్‌నుప్రత్యేకంగాఅభినందించారు,ఈ క్రీడాకా రుల సాధనను ప్రశంసిస్తూ, వారి కష్టపడిన ప్రయ త్నాలకు శుభాలు కలగాలని వారు ఆశాభావం వ్యక్తంచేశారు,పెంకాక్ సిలాట్ రంగంలో దేశ వ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులతో పోటీలలో గెలిచినఈక్రీడాకారులకుఎమ్మెల్యేఆఫీస్ ప్రత్యేకంగా అభినందిస్తూ క్రీడాకారులను శాలువలతో సత్కరిం చారు,హిందూపురంఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆఫీస్ ద్వారా యువ క్రీడాకారుల ప్రోత్సాహానికి




ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కూడా వారి విజయాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. హిందూ పురం స్థానికంగా క్రీడా, విద్య, సాంస్కృతిక కార్యక్ర మాల్లో ఎమ్మెల్యే కార్యాలయం తోడ్పాటు నంది స్తుందన్నారు, ఈ అభినందన యువతలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణ అధ్యక్షుడు వెంకటేష్,దుర్గనవీన్,జేపీకెరాము, రామాంజ నేయులు, అయూబ్, భార్గవ్, పెంకాక్ సిలాట్ జిల్లా సెక్రటరీ జనార్ధన్ రెడ్డి, ట్రెజరర్ రియాజ్ భాష, కోచ్ ఎన్ ఆర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు చెక్కును పంపిణీ



సింగనమల ఫిబ్రవరి 7 మనంన్యూస్ : శింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేణుమాధవ్ వారి తండ్రి కీర్తిశేషులు మిరియాల వెంకట రామయ్య శెట్టి జ్ఞాపకార్థం మార్చి 2025 లో అత్యధిక మార్కులు సాధించిన కవిత కళాశాల సిబ్బంది దాదాపుగా పదిమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఎనిమిది వేల రూపాయల చొప్పున శింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బహుమతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ సింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025వ సంవత్సరంలో అత్యధిక మార్కులు తెచ్చుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మిరియాల వేణుమాధవ్ ఒక్కొక్క విద్యార్థికి విని వివిధ వేల రూపాయలు బహుమతి చెక్కులు అందజేసినట్లు ఆమె తెలిపారు.అలానే శింగనమల జూనియర్ కళాశాల అభివృద్ధికి మిరియాల వేణుమాధవ్ కి కాలేజ్ సిబ్బంది తరఫున విద్యార్థులు విద్యార్థుల తరఫున సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నారా లోకేష్‌ని కలిసిన ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ



సింగనమల ఫిబ్రవరి 7 మనం న్యూస్ : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఐటి &విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని కలిసిన ఏపి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ కలిసి మంగళగిరి తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్పొరేషన్ బోర్డు సభ్యులు, వీక్ బూత్ ఇంచార్జ్‌ల శిక్షణ కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే ఎన్నికల్లో నాయకులు,కార్యకర్తలు సైనికుల్లాగ్రమశిక్షణతో,అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి స్పష్టమైన దిశా నిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## గుమ్మేపల్లిలో తాగునీటి కొత్త పైప్ లైన్‌కు 5 లక్షలు మంజూరు...డేగల కృష్ణమూర్తి



సింగనమల ఫిబ్రవరి 7 మనంన్యూస్ : సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో పాత పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో తాగునీటికి ఇబ్బంది కావడంతో సర్పంచ్ డేగల లలితమ్మ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి సమస్యను సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి శాసన సభ్యురాలు మండల అధికారులకు సూచించి మండల పరిషత్ సి ఎఫ్ ఎం ఎస్ నుంచి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. పనులను సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశాను సారం కొత్త పైపులైన్ కోసం భూమి పూజ చేయడం జరిగింది కొత్త పైపులైన్ మంజూరు చేసిన శాసనసభ్యులకు గుమ్మేపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డేగల శ్రీనివాసులు లక్ష్మయ్య ఆదిరెడ్డి బోయ ఆదినారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున నాగభూషణాచారి ఓబయ్య వడ్డే శివ రోశయ్య కురువ ప్రకాష్ మంగళ శ్రీరాములు దిగేంద్ర డేగల హరీష్ డేగల కిరణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గాజుల ఆదెన్నను కలిసిన మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప

సింగనమల ఫిబ్రవరి 7 మనంన్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్.టి.ఐ కమిషనర్‌గా ప్రమాణ స్వీకారం చేసి అనంతపురం అర్బన్‌కి విచ్చేసినగాజుల ఆదెన్నకి మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ



బెలుగుప్ప ఫిబ్రవరి 7 మనంన్యూస్ : ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున తగ్గుపర్తి రాధాకృష్ణ, పెద్ద తిప్పయ్య, ఆవులన్న గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి బెలుగుప్ప మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వెంకటాద్రి పల్లి సునీల్ లు హాజరయ్యారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ప్రియాంక, ఇంచార్జి ఉపాధ్యాయురాలు చరిత మేడం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పిల్లలకు కొన్ని ముఖ్యమైన విషయాలు తెలియచేసినారు. పోషకాలు ఉన్నా ఆహారం, సెల్ ఫోన్ వాడకం, లైటింగ్ ఎక్కువగా ఉన్నా చోట చదవడం. అద్దాలు వాడేటప్పుడు కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. తలనొప్పి, ఎగుడు దుగుడుగా కనపడడం వంటివి. రోజు కొంచెం సేపు పెట్టుకొని మళ్లి వాటిని పక్కన పెట్టి మళ్ళీ కొంచెం సేపు వాడాలి అని చెప్పారు. ఆరోగ్య సిబ్బంది కమ్యూనిటీ ఆఫీసర్ పద్మావతి, పి.ఎచ్.న్ సరోజమ్మ , అధ్యాపకులు వనిత, పి.ఇ. టీ గోపాల్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## బీజేపీలో పలువురి చేరిక...



గోరంట్ల ఫిబ్రవరి 7 మనంన్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై శనివారం గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారి పల్లికిచెందిన సాయినాథ్ రెడ్డి ( సిరెడ్డి )ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ సారథ్యంలో 15 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జి యం శేఖర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారందరికీ జిల్లా అధ్యక్షులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా బిజెపిలోకి చేరిన వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిపై ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై భారతీయ జనత పార్టీలో చేరడము చాలా సంతోషంగా ఉందని, జిల్లా అధ్యక్షులుజి యం శేఖర్ ఆధ్వర్యంలో మేము పార్టీలో చేరడంచాలా ఆనందంగా ఉందని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్నసేవకుమేముఆయనకు మద్దతుగాఉంటామనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు కొండం రాజు, జిల్లా కోశాధికారి సురేంద్ర, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ మేదర శ్రీనివాసులు పాల్గొన్నారు

## ఇంచార్జ్ తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలసిన మండల టిడిపి నాయకులు

గోరంట్ల ఫిబ్రవరి 7 మనంన్యూస్ : గోరంట్ల మండల నూతన ఇంచార్జ్ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ నాయక్ ను మండల టిడిపి నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ వివిధ రెవిన్యూ సమస్యల పరిష్కార అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుండి ప్రజలు మన్ననలు పొందాలని టిడిపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులుగుత్తా బాలకృష్ణ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ రవినాయక్ శ్రీనివాసులు, బీరె వేణు, జయరాం, మాజీ వార్డ్ మెంబర్ కిష్టా, మల్లాపల్లి మహమ్మద్, అసేన్ ఖాన్, డీలర్ రోహిత్, సుభహాన్ 5మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్ సీనియర్ నాయకులు వివిధ హోదాలకు చెందిన గోరంట్ల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరికి చదువుతోనే విజ్ఞానం...

### మహాత్మా జ్యోతి రావు పూలే ఏపీ బీసీ సంక్షేమ వసతి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి



బుక్కపట్నం ఫిబ్రవరి 7 మనంన్యూస్ : ప్రతి మనిషికి చదువుతోనే విజ్ఞానం లభిస్తుందని మాజీమంత్రి డాక్టర్‌పల్లెరఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మునిసిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల 7వ వార్షికోత్సవ వేడుకలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోనే ప్రతి ఒక్కరికీ విజ్ఞానంతో పాటు ఆ కుటుంబానికి వెలుగు అని,గతంలో చదువుకునేందుకు ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కావని,. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యారంగానికి పెద్ద పీట వేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పించి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో 67 లక్షల మంది కుటుంబాల విద్యార్థులకు ప్రతి ఏటా రూ.15 వేలు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో జమ చేసారని,విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతస్థాయికిఎదగాలనిఆకాంక్షించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని,బాగా చదువుకున్న ఒక టీ అమ్మే వ్యక్తి నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయ్యారు. ఒక పేపర్ అమ్ముకొనే వ్యక్తి ,ఇండియాకు డాక్టర్ అబ్దుల్ కలాం రాష్ట్రపతి అయ్యాడు. ఇలా ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని వివిధ రంగాల్లో రాణించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. అనంతరం విద్యార్థులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి ,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, రిటైర్డ్ తహసీల్దార్ నీలకంఠ రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులుగూడూరుఓబులేసు,పుల్లప్ప ,బీసీ సంక్షేమ వసతి పాఠశాల ఉపాధ్యాయినీలులు ,విద్యార్థులు ,తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.



## నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

– దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్



**అమరాపురం, ఫిబ్రవరి 07,మనంన్యూస్:** అతి పురాతన మైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామికి మాఘమాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థాం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు ఉదయం పంచామృతభిషేకశీ, కుంకుమార్చనలు జరిపి, ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేసి, మహా మంగళ హారతి నిచ్చి ప్రకారోత్సవంలో భక్తులు తమ కోరికలను కోరుకుంటూ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. అనంతరం స్వామి వారికి మహా మంగళ హారతి నిచ్చి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. అనంతరం శ్రీయోగా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానోహం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతావాసులే కాక, కర్నాటక, ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 10న అమరాపురం మండల సర్వసభ్యుల సమావేశం

– ఎంపీడీఓ రామారావు



**అమరాపురం, ఫిబ్రవరి 07,మనంన్యూస్:** ఇదే నెల 10న మంగళవారం అమరాపురం మండల సర్వసభ్యుల సాధారణ సమావేశంను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డి. రామారావు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ 10న మంగళవారం ఉదయం 10 –30 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు ఎంపీపీ ఆర్. ఈరన్న అధ్యక్షతన మండల సర్వసభ్యుల సాధారణ సమావేశంనిర్వహించనున్నట్లు అయన తెలిపారు. కావున జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో పాటు, సర్పంచులు ఇతరాత్ర ప్రజాప్రతినిధులు, తప్పక హాజరు కావాలన్నారు. అదేవిదంగా మండలంలోని ప్రభుత్వ అన్ని శాఖలకు చెందిన అధికారులు తమతమశాఖలోజరుగుతున్నఅభివృద్ధి, సంక్షేమ పథకాల నివేదికలతో సమావేశంలో పాల్గొన వలసినదిగా ఎంపీడీఓ రామారావు కోరారు.

## శ్రీ చాముండేశ్వరి దేవి విగ్రహ ప్రతిస్టాపనలో టిడిపి మండల కన్వీనర్ ఈరన్న

**రొళ్ల, ఫిబ్రవరి 07,మనంన్యూస్:** రొళ్ల మండలశీ చల్లోపల్లి గ్రామంలో జరిగిన శ్రీ చాముండేశ్వరి దేవి విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ రొళ్ల మండలం కన్వీనర్ జి కె ఈరన్న హజరయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తోపాటు, మండలంలోని టిడిపి నాయకులు కలసి వారు అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు.తమ ఆహ్వానం మన్నించి అమ్మ వారి విగ్రహ ప్రతి స్టాపనకు హాజరైన వారికి దేవాలయం కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు కలసి శాలువా కప్పి పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు,తదితరులు, దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం పనితీరు బాగుంది

▪ ఫ్రాన్స్ దేశస్థులను గంటాపురంలో ఎద్దుల బండిపై ఊరేగింపు ▪ కరువు సీమల సిరులు కురిపిస్తున్నారు



**బత్తలపల్లి, ఫిబ్రవరి 7 మనంన్యూస్:** ప్రకృతి వ్యవసాయం సాగు విధానం చాలా బాగుందని ఫ్రాన్స్ దేశస్థులు కొనియాడారు. శుక్రవారం బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పంటలనుఇంటర్నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ నుంచిఫ్రాన్స్ కు చెందిన సీనియర్ ఏకనామిస్ట్ డా. బ్రునో డోరియన్, పీహెచ్డీ పరిశోధకురాలు మిస్.క్యారీ లేపాల్ లు ప్రకృతి వ్యవసాయంపై సెమీ–డైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించారు. అంతర్జాతీయ పరిశోధక బృందం వారు గౌరవ సీట్ &ఇఓ లక్ష్మానాయక్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్. నవీన్ ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించింది. ప్రకృతి వ్యవసాయంపై సెమీ–డైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించే ఉద్దేశంతో ఈ పర్యటన జరగగా, ముందుగా సీఆర్పీలతో ఎటిఎం మోడల్ ,ఏ గ్రేడ్ మోడల్ మరియు పీఎండీఎస్ మోడల్స్ చూడటం జరిగింది. ఎటిఎం మోడల్ లో ఏ ఏ రకాల పంటలు ఉన్నాయో పరిశీలించారు. చాంపియన్ రైతులు, నూతనంగా ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులు మరియు రసాయనవ్యవసాయంచేస్తున్నరైతులతోఇంటర్వ్యూలునిర్వహించారు. అంతకు ముందు వారు గ్రామంలోకి రాగానే గ్రామస్తులు ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దులబండిపైఊరేగించారు. అనంతరం ప్రముఖ దేవాలయమైన శ్రీ గురజాల అప్పస్వామి దేవాలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వైఎస్ఎస్ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ హరి కుమార్ , డీవిజన్ ఇంచార్జ్ గంగమ్మ, 1 నరసిహులు , ఎల్ 2 పార్వతి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆప్యాయంగా ఉంటే ఆనందం ఉంటుంది: డీఎస్పీ

కౌన్సిలింగ్ రెండు జంటలు కలయిక...

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** ఒంటరి జీవితాన్ని గడపడం చాలా కష్టం... కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ఉంటూ ఆనందంగా జీవితాన్ని గడపాలని పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ హాజరైన భార్యా,భర్తలకు డీఎస్పీ హేమంత్ కుమార్ సూచించారు. శనివారం ధర్మవరం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సమస్యల పరిష్కారానికి పోలీస్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం డీఎస్పీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమస్యలతో భార్యాభర్తలు దూరంగా ఉంటూ జీవనం కొనసాగిస్తున్న వారిని పిలిపించి వారి సమస్యలను డిఎస్పితో పాటు వన్టౌన్ ఎస్ఐ. ఉమాదేవి, ఎస్సై జయరామ నాయక్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సభ్యులు న్యాయవాది భార్గవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని, రిటైర్డ్ హెడ్మాస్టర్ చలపతి, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ హరి శ్రీనివాస్, పాత్రికేయులు రాఘవ విచారించారు. చిన్న చిన్న పొరపాట్ల వల్ల జీవితాలకు దూరంగా గడపడం మంచిది కాదని సమస్యతో వచ్చిన భార్యాభర్తలకు



వివరించారు. ఐదు జంటలు హాజరు కాగా... రెండు జంటలను అన్యోన్యంగా కలిసి జీవనం కొనసాగించేలా వారిలో మార్పు తీసుకురావడం జరిగిందన్నారు. అర్థం చేసుకునే గుణాన్ని భార్య భర్తల మధ్య అప్పుడు ఎలాంటి గొడవలు రావని వారు హితువు పలికారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బోలోపేతం చేసే దిశగా చర్యలు

▪ విద్యాంజలి పథకం విజయ వంతంనకు పాటుపడాలి ▪ ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంఇఓ శ్రీనివాస్ భాస్కర్

**మడకశిర, ఫిబ్రవరి 07,మనంన్యూస్:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా పాటు పడాల్సిందిగా మడకశిర ఎంఇఓ ఎం. శ్రీనివాస్ భాస్కర్ తెలిపారు. మడకశిర పట్టణంలోని ఎం ఆర్ సి భవనంలో శనివారం మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల బాగా స్వామ్యంతో కొత్తగా విద్యాంజలి పథకం ద్వారా ఆయా గ్రామాల పాఠ



శాలలోవిద్యాభ్యాసంచేసి,ప్రభుత్వ ఉద్యోగస్తులుగా, ఇతర సంస్థలలో ఉద్యోగస్తులుగా మంచి ఉన్నంత స్థాయిలో ఉన్నవారు,సమాజ సేవకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయనాయ కులు, తదితరులతో చర్చించి ప్రభుత్వ పాఠశాలలో మౌలి క వసతులు, పాఠశాల అభివృద్ధికి తోడ్పా టు అందించే విదంగా కృషి చేసేవిదంగా ప్రధానో పాధ్యాయులు వారితో చర్చించాలన్నారు. ఏది ఏమైనను ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టాత్మకశీగా చేపట్టిన విద్యాంజలి పథకం ఆశయాన్ని బలపర్చేందుకు ప్రతి ఉపాధ్యాయులు తమవంతు పాటు పడాల్సిందిగా ఎంఇఓ శ్రీనివాస్ భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ 2 నరసింహమూర్తి, మండలంలోనో ప్రధానోపాధ్యయులు, ఎంఆర్సి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి సైన్స్ పైనే ఆధారపడి ఉంది




**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో సైన్స్ దే కీలక పాత్ర అని, దేశ అభవృద్ధి సైన్స్ పైనే ఆధార పడి వుంటుంది అని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆది శేషు అన్నారు. స్థానిక కాకతీయ విద్యానికేతన్ మరియు బి యస్ ఆర్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో శాస్త్రీయ దృక్పథ ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన మూఢనమ్మకాలు వండర్ సైన్స్" అనే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ నాటి రాతి యుగం నుండి నేటి రాకెట్ యుగం వరకు జరిగిన మానవాభివృద్ధి పరిణామ క్రమంలో సైన్స్ దే కీలక పాత్ర అన్నారు. సైన్స్ మానవ వికాసానికి ఉపయోగపడాలి గానీ మానవ వినాశనానికి కాదు అని ఐన్ స్టైన్ చెప్పిన మాటలను నేడు గుర్తించాల్సిన అవసరం వుందన్నారు. సైన్సును మానవ వినాశనానికి ఉపయోగిస్తే ప్రపంచం మొత్తం నాశనం అయ్యే ప్రమాదం వుందన్నారు.పాలకులే సైన్సు పేరుతో సూడో సైన్స్ నుప్రచారం చేయడం బాధాకరమన్నారు.విజ్ఞాన శాస్త్రం ప్రయోగశాలల పరికరాలతోనేవికశించదనీ, నిరంతర పరి శోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి అలవాటు చేసుకున్నప్పుడే విజ్ఞానశాస్త్రం విరాజిల్లుతుంది అన్నారు. రోజువారీ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత ను తెలుసుకోవడం, సైన్స్ ఉపయోగాలను ప్రజల్లో వ్యాప్తి చేయడశీ , విద్యార్థులను, యువతను శాస్త్ర సాంకేతికత వైపు ప్రోత్సహించడం కోసం, జెవివి కృషి చేస్తోందన్నారు. దేవి రాష్ట్ర మ్యాజిక్ కన్వీనర్ బాలబయన్న చేసిన మేజిక్ విద్యార్థులను ఆకట్టుకుంది.సలసల కాగుతున్న నూనె నుంచి నేరుగా చేత్తో బజ్జీలు తీయడం, నీటిలో నుంచీ మంటలు పుట్టించడం, మనిషి తల మీద అగ్ని పెట్టీ టీ కాంచడం, ఐస్ గడ్డ మీద పాలు కుండ పెట్టీ ఎటువంటి అగ్ని లేకుండా పాలు పొంగించడం, అగ్గిని చేతులకు రాసుకోవడం, కూల్ డ్రింక్ ను మాయం చేయడం, జల్లెడలో నీటిని నిలపడం, నీటిని మాయం చేయడం మైండ్ మ్యాజిక్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి.ఇటువంటి కార్యక్రమాలు ప్రదర్శిస్తూ కొంతమంది మోసగాళ్లు సమాజంలో చేస్తున్న మోసాన్ని బట్టబయలు చేస్తూ వీటిల్లో వున్న మ్యాజిక్ మరియు వాటి వెనక ఉన్న లాజిక్ ను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి లోకేష్, ఐలు నాయకులుప్రసాద్,కాకతీయవిద్యానికేతన్ కరెస్పాండెంట్ సెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ నిర్మల, డైరెక్టర్ పద్మ, బి యస్ ఆర్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# బీసీ సింహ గర్జన గోడ పోస్టర్ ఆవిష్కరణ



**– మహాసభకు భారీగా తరలిరావాలని పిలుపు – బీసీవై పార్టీ నాయకులు జిట్టా రామ్మోహన్**

**అనంతపురం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :** అనంతపురం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు బీసీ సింహ గర్జన గోడ పోస్టర్‌ను బీసీవై పార్టీ పీఏసీ కమిటీ సభ్యులు పాల రమేష్ యాదవ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జిట్టా రామ్మోహన్, బెస్త పవన్ కుమార్, వరప్రసాద్, రాష్ట్ర విద్యార్థి కమిటీ సురేష్ యాదవ్, సోషల్ మీడియా కమిటీ యశ్వంత్ నియోజకవర్గ కన్వీనర్ డాకా రాజు, మంజునాథ్ రెడ్డి బీసీ సింహ గర్జనకు మద్దతు తెలిపిన ఎస్సీ జన సంఘం అధ్యక్షులు దాసుగానిపల్లి కుల్లాయప్ప, బీసీ సంఘం సగర పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పుడున్న ప్రస్తుతరాజకీయపార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటూ రాజకీయంగా అనుగతొక్కుతున్నారని, పదవులలో అగ్రవర్ణాలకు మాత్రమే కేటాయించి, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలియజేశారు. అదే విధంగా బీసీలకు రాజధానిలో 1000 ఎకరాల భూమిని కేటాయించాలని, బీసీల కుల గణన సమగ్రంగా చేపట్టాలని, బీసీ రక్షణ చట్టం అమలు పరచాలని, బీసీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని, విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లోబీసీలకు44శాతంరిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతో ఈనెల 22వ తేదీ విజయవాడలోగుంటూరుహైవేలోనాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే అంబేద్కర్ కర్పూరి ప్రాంగణంలో భారీగా బీసీ సింహ గర్జన కార్యక్రమం జరుగుతుందని దీనిని అందరూ బడుగు బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవం



**అనంతపురం, ఫిబ్రవరి 07, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ 8ఏళ్ల క్రితం స్థాపించి పేదలకు, నిస్సహాయులకు అండగా నిలుస్తున్నారు..అనంతపురం నగరంలోని ఆదర్శనగర్‌కు చెందిన ఇంజనీరింగ్ దంపతులు నిర్మలమురళి, పురుషోత్తమ మురళీకృష్ణ. దేవుడు తమకు ఇచ్చిన కొంతలో పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలనే మంచి ఆలోచనతో మా సంకల్పం మీ అభివృద్ధి నినాదంతో సేవా కార్యక్రమాలు నిర్వపిస్తున్నారు. సహాయ మహిళలకు వృద్ధ మహిళలకు తాము ఉన్నామంటూ పుట్టినిల్లు ఆశ్రమాన్ని స్థాపించారు.నిస్సహాయులతోపాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి పోటీ పరీక్షలకు సన్నద్ధ మయ్యే విద్యార్థినిలకు పుట్టినిల్లు ఆశ్రమంలో ఉండేలా చూస్తున్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా మంచిమనసుతోనిస్వార్థ సేవ చేస్తున్నారు. పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు, పారిశుద్ధ కార్మికులకు నిత్యవసరాలు అలాగే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, బాలింతలకు పౌష్టికాహారం అలాగే.. విద్యార్థులకు దుస్తులు, అన్నదానం పేద కుటుంబాలలో యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిర్మిస్తున్నారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవం సందర్భంగా గత వారం రోజుల నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. దేవాలయాలకు పదివేల రూపాయలు, ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం, అలాగే 11 మంది అర్చకులకు, 6మంది పేద కుటుంబాలకు పారిశుద్ధ కార్మికులకు 10 కుటుంబాలకు, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. బీసీ హాస్టల్ విద్యార్థినిలకు బిస్కెట్లు, చాక్లెట్లు, వాటర్‌బాటిల్స్,విద్యాసామగ్రిఅందించారు. అనంత నగరంలోని నగరంలోని ఓ పురోహితుడి కుమార్తె పెళ్లికిరూ. 10,116 /- ఆర్థిక సహాయం అందించారు, శివ స్వాములకు ఐదు రకాల వస్తువులు. ఇలా గత వారం రోజు లుగా దాదాపు రూ.60 వేల ఖర్చుతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.గత8 ఏళ్లుగా 903.. కార్యక్రమాలు చేశారు. తమ ట్రస్టు నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు,సభ్యులకు,ప్రత్యేకకృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. దేవుడి దయ వల్ల పేదలకు సహాయంచేయాలనేమంచిసంకల్పంతమలో కలిగించి...

- **వివిధ సేవా కార్యక్రమాలతో పేదలకు, నిస్సహాయులకు అండగా నిలుస్తున్న ఇంజనీరింగ్ దంపతులు నిర్మలమురళి, పురుషోత్తమ మురళీకృష్ణ.**
- **దాతలకు, ట్రస్టు సభ్యులకు, ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు**

ఇంత మంది దాతల సహకారంతో పేదలకు అండగానిలుస్తున్నందుకుసంతోషంగా ఉందన్నారు. దేవుడు దారి చూపిన అన్ని రోజులు బాధ్యతగా కృషితో పేదలకు, నిస్సహాయులకు, విద్యార్థులకు, అవసరంలోనూ, ఆపదలోనూ ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.



# గోమాత పూజతోనే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సకల సౌకర్యాలు సిద్దిస్తాయి



**– భూమా నందశ్రమం పౌండర్ చందకచర్ల ధనుంజయ స్వామి**

**మడకశిర, ఫిబ్రవరి 07,మనంన్యూస్:** రోజు గోమాత పూజతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, సకల సౌకర్యాలు సిద్దించిచడం తథ్యమని భూమా నందాశ్రమం వ్యవస్థాపకులు,ప్రాఖ్యత శుభవాస్తు పండిత్ చందకచర్ల శ్రీ ధనుంజయ స్వామి తెలిపారు. మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన మెళవాయి గ్రామంలోని గోమాత ఆశ్రమంలో శనివారం భక్తి శ్రద్దలతో గోపుజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శ్రీ ధనుంజయ స్వామితో పాటు,హేమావతి దత్త పిఠాదిపతి శ్రీ సిద్దేశ్వరస్వామి,తదితరులుహాజరయ్యారు. గోపూజలు అనంతరం గోమాత ఆశ్రమం నిర్వాహకులు గోమాతఆశ్రమంవ్యవస్థాపకుడు గోమాత నాగరాజు అధ్యక్షతన జరిగిన సబా వేదికలో శ్రీ ధనుంజయ స్వామిజీమాట్లాడుతూ సనాతన ధర్మంలో భాగంగా, హిందూ దర్మం కీర్తించాలంటే ప్రతి ఒక్కరు గోమాత పూజలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మనిషి అనారోగ్యానికి గురై, సంపాదించిన డబ్బులన్నియు అస్పత్రిపాలుచేస్తున్ననేపథ్యశీలోగోవును ప్రేమించు, గోమాతను పెంచి పూజించు అన్న నినాదంతో ప్రతిఒక్కరు కార్యాచరణ చేపడితే మాత్రం సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, మనిషి అన్నివిధలుగా అభివృద్ధి చెందేం దుకు ఎంతగానో దోహద పడుతుందని ధనుంజయ స్వామి గోమాత పూజ విశిష్టితలను స్పష్టంగా వివరించారు. స్వామీజీ సందేశం సభికులనుఎంతగానోఆకట్టుకుంది.మెళ వాయి గోమాత ఆశ్రమం నిర్వాహకుడు గోమాత నాగరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో గోమాత పూజలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ధనుంజయస్వామికొనియాడారు. ఈ కార్యక్రమలో ప్రధాన వక్త వేధవ్యాస్, యల్లం బ్యాంకు మాజీ మేనేజర్ మధుడి కల్లప్ప, లోక కళ్యాణ్‌ప్రజాశక్తి రాట్ర అధ్యక్షులు సుబ్బ రాయుడు, బిజెపిసీనియర్‌నాయకులుఅమరాపురం మండలం, తమ్మడేపల్లి చంద్రశేఖర్,జిల్లా ఏడిసీసీ బ్యాంకు జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దగిరి ఆనందరంగారెడ్డి, పూలహరీష్,భానుదాస్ తదితరులు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.





# అంతర్జాతీయ సహకార సంఘం 2025 సంవత్సర వేడుకల వర్క్ షాపులో

**– అమరాపురం సింగల్ విండో అధ్యక్షులు గణేష్**




**మడకశిర, ఫిబ్రవరి 07,మనంన్యూస్:** అంతర్జాతీయ సహకార సంఘాల 2025వ సంవత్సరంవేడుకల్లోభాగంగా శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన వర్క్ షాపులో అమరాపురం సింగల్ విండోఅధ్యక్షులుఎన్.గణేష్‌హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ఏడి సీసీ బ్యాంకు జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లకు గణేష్ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగాపూలబొకేనందించిఘనంగాసత్కరించారు. అనంతరం స్థానిక సింగల్ విండో కార్యాలయంలో జరిగిన సహకార సంఘం వర్క్ షాపులోఅమరాపురంసింగల్‌విండోఅధ్యక్షులుగణేష్‌పాల్గొని పలు విషయాలను జిల్లా అధ్యక్షులు కేశవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వివరించినట్లు అయన తెలిపారు.



# కంటి సమస్యలపై నిర్లక్ష్యం వద్దు



**ధర్మవరం అర్బన్ జనవరి 7, మనంన్యూస్ :** కంటి సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించుకుందా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ ఆప్తోల్మిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప సూచించారు. శనివారం ధర్మవరం మండలం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గొట్లూరు హై స్కూల్, ప్రాథమిక పాఠశాల నందు గతంలో విద్యార్థిని మరియు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఎవరికైతే కంటి అద్దాలు అవసరమో వారికి.. మొత్తం 7 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జగన్నాథం, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఆశా కార్యకర్తలు తదితీరులు పాల్గొన్నారు.

## శ్రీ చాముండేశ్వరి దేవి విగ్రహ ప్రతిస్టాపనకు హాజరు

**– టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్**

**రొళ్ల, ఫిబ్రవరి 07,మనంన్యూస్:** రొళ్ల మండలశీ చర్లోపల్లి గ్రామంలో జరిగిన శ్రీ చాముండేశ్వరి దేవి విగ్రహ ప్రతి స్టాపన పూజ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ తో పాటు రొళ్ల మండలం టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ గుడ్డుగురుకి మారుతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు.తమ ఆహ్వానం మన్నించి దేవాలయం ప్రారంభోత్సవానికి హాజరైన వారికి దేవాలయం కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు శాలువా కప్పి పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, తదితరులు, దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## టీఎం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దళిత సంఘాల నాయకులు



**గార్లదిన్నె ఫిబ్రవరి 6 మనంన్యూస్:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు టి ఎం రమేష్‌ని వారం క్రితం అదే గ్రామానికి చెందిన కొంతమంది దుండగులు హత్య చేశారు. ఎమ్మార్పీస్ నాయకుడు హత్య ను అనంతపురం జిల్లా దళిత సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కమిషన్ సభ్యులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, ఆ కుటుంబ సభ్యులను కలిసి వారికి మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది,అదేవిధంగా ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సదుపాయాలు వచ్చే విధంగా మా వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,దళిత సంఘాల నాయకులు బండారు కుళ్లాయప్ప, చిన్న పెద్దన్న, ఎల్లన్న,చిన్న ఆంజనేయులు, మద్దెలచెరువు మళ్లీ, బంగి ఓబుల పతి,పామిడి ఓబులేసు, నగేష్,ఎర్రి స్వామి, శ్రీనివాసులు, చంద్ర, నాగరాజుపాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధిత కుటుంబాలకు చేయూత

ప్రజల కష్టసుఖాల్లో అండగా ప్రభుత్వం: ముంటిమడుగు కేశవరెడ్డి



**గార్లదిన్నె ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం పేదలు, బాధితుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తూ అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పథకంలో భాగంగా, ఉమ్మడి అనంతపురంజిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గార్లదిన్నె కు చెందిన ఆదికి రూ. 40,248/- ఇల్లూరు గ్రామానికి చెందిన రాఘవేంద్రకి రూ. 42,601/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముంటిమడుగు కేశవరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలోఅయిన మాట్లాడుతూప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యంగా అనారోగ్యం, ప్రమాదాలు వంటి అనుకోని పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయనసూచించారు.ఈచెక్కులపంపిణీకార్యక్రమంలోస్థానికగ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**గుడిబండ ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** గుడిబండమండల పరిధిలోని హిరితూర్పి గ్రామంలో పురాతన కాలం నాటి నుండి వెలసిన శ్రీ ఆంజనేయ స్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టూ ప్రక్కన గ్రామాల ప్రజలు తోపాటు మండల వ్యాప్తంగా శ్రీ ఆంజనేయ స్వామికి అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చి వెళుతుంటారు.భక్తులకొంగుబం గారంగా వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఎంతో మహిమగల మహాస్వామిగా విరాజిల్లుతున్నారు. స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి అర్చకులు పూజలునిర్వహించారు.స్వామివారుభక్తులనుండి నిత్య పూజలు అందుకుంటూ భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నారు. స్వామి వారి చుట్టు ప్రక్కల గ్రామా ప్రజలువారిమనోభావాలనుస్వామివారికి అర్పించి కోర్కెలు తీర్చుకుంటున్నారు. శ్రీ ఆంజనేయస్వామిఎంతోమహిమగల దేవుడు అనిఅర్చకులు తిమ్మప్ప స్వామి భక్తులకు వివరించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# 'ప్రాజెక్ట్ పరివర్తన్' పోస్టర్ ఆవిష్కరణ

- 'ప్రాజెక్ట్ పరివర్తన్' ఒక శక్తివంతమైన సామాజిక ఉద్యమంగా రూపుదిద్దుకుంది
- రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల అదెన్న





**అనంతపురం ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** మాదకద్రవ్యాల వినియోగ నివారణ, మానసిక ఆరోగ్య అవగాహన మరియు స్క్రీన్ డీ-అడిక్షన్ లక్ష్యాలతో ముందుకు సాగుతున్న 'ప్రాజెక్ట్ పరివర్తన్' ఒక శక్తివంతమైన సామాజిక ఉద్యమంగా రూపుదిద్దుకుందని రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల అదెన్న అవగాహన పోస్టర్లను ఆవిష్కరిస్తూ పేర్కొన్నారు. నిగమ ఫౌండేషన్, ఎమ్‌వైభారత్ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, ప్రగతి పథం యువజన సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో, సమీర్ పెనకాలపాటి నాయకత్వంలో ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు యువతకు ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అందించాలనే లక్ష్యంతో కొనసాగుతోంది. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్‌వై భారత్ ప్రతినిధి బిసాతి భారత్, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు బిసాతి జీవన్ కుమార్, కురుబ జయమారుతి, మానవ హక్కుల కార్యకర్తలు రఘు, సతీష్, ధోని, మరియు ఇంటర్న్ శోభారాణి పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిసాతి భారత్ మాట్లాడుతూ రాయలసీమలోని ఎనిమిది జిల్లాలలో ఇప్పటివరకు60కి పైగా కార్యక్రమాలు నిర్వహించి, సుమారు 20,000 మంది విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పొగాకు, గంజాయివినియోగనివారణ, డిప్రెషన్, ఆందోళన, ఒంటరితనంవంటి మానసిక సమస్యలపై చైతన్యం కల్పించడమే కాకుండా, నిపుణులైన వైద్యులు, సైకాలజిస్టులతో వ్యక్తిగత కౌన్సెలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. యువతను ఆరోగ్యవంతమైన అలవాట్ల వైపు నడిపిస్తూ, వ్యసనరహిత భవిష్యత్తుకు ప్రాజెక్ట్ పరివర్తన్ మార్గదర్శకంగా నిలుస్తూ ఉండడం పట్ల కార్యక్రమంలో పాల్గొన్న అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# ఏపిపిఎస్సి పరీక్షల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

ఏపిపిఎస్సి ఛైర్మన్ శశిధర్



**అనంతపురం, కలెక్టరేట్ ఫిబ్రవరి 07 మనంన్యూస్ :** ఏపిపిఎస్సి పరీక్షల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఏపిపిఎస్సి ఛైర్మన్ శశిధర్ పేర్కొన్నారు. శనివారం ఏపిపిఎస్సి పరీక్షల కోసం అనంతపురం కలెక్టరేట్‌లోని ట్రెజరీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ని ఏపిపిఎస్సి ఛైర్మన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఏపిపిఎస్సి ఛైర్మన్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఐదు రోజులపాటు జిల్లాలో ఏపిపిఎస్సి పరీక్షలను (ఫోర్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ రిటన్ టెస్ట్, ఓఎంఆర్ బేస్డ్ ఆబ్జెక్టివ్ టైప్) నిర్వహించడం జరుగుతోందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని, ఉదయం సెషన్ 9:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ 02:30 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఉదయం సెషన్ 9:00 గంటలలోపు మరియు మధ్యాహ్నం సెషన్ 02:00 లోపు పరీక్ష కేంద్రంలోనికి హాజరు కావలెను. నిర్దేశిత సమయం తర్వాత గేట్లు ఎట్టిపరిస్థితిలోనైనా మూసివేయబడుతాయని అభ్యర్థులు గమనించాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా పరీక్ష కేంద్రంలోనికి హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం చే గుర్తింపబడిన ఏదో ఒక గుర్తింపు కార్డుతో (ఒరిజినల్) పరీక్షకు హాజరు అవ్వాలన్నారు. మొబైల్ ఫోన్లు/×.ు గాడ్జెట్లు/బ్లూటూత్/ఏదైనా ఇతర కమ్యూనికేషన్ పరికరాలు పరీక్ష కేంద్రములోనికి అనుమతించబడవని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఏపిపిఎస్సి సెక్షన్ ఆఫీసర్లు వై.శ్రీనివాస్, వై.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# అనంతపురంలో సందడి చేసిన సినీనటి మాళవిక మోహన్

గోయాజ్ సిల్వర్ జూవేలరీ షోరూంను ప్రారంభించిన సినీ నటి మాళవిక మోహన్



**అనంతపురం, ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** గోయాజ్ కలక్షన్లు తనకు ఎంతో ఇష్టమని , అనంతపురం లో ఏర్పాటైన కలెక్షన్స్ చూస్తుంటే అన్ని తీసేసుకోవాలని ఉందని సినీనటి మాళవిక మోహన్ (రాజసాబ్ ఫేం) అన్నారు. అనంత పురం సుభాష్ రోడ్డులో గోయజ్ సిల్వర్ జూవేలరీ షోరూంను శనివారం సినీనటి మాళవిక మోహన్ ప్రారంభించారు. గోయాజ్ సిల్వర్ జూవేలరీ23 వ షోరూంను నేను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులో 22స్టోర్లతో విస్తరించి అనంతపురంలో23వస్టోర్‌ప్రారంభమైందన్నారు. యువతులు అందంగా కనిపించేందుకు ఈ జ్యువెలరీ ఎంతోఉపయోగకరంగాఉంటుందని,ఈ షోరూంలో మంచి సిల్వర్ జ్యువెలరీ కలెక్షన్లు ఉన్నాయని సినీనటిమాళవిక మోహన్ అన్నారు. నిర్వాహకులు రవితేజ వేములూరి, ప్రియాంక వేములూరి మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన ఏకైక సిల్వర్ జ్యువెలరీ స్టోర్ గోయాజ్ అని,అనంతపురంలో ప్రారంభించిన మా గోయాజ్ షో రూంలో అన్నిరకాల వెండి ఆభరణాలు సరసమైన ధరలలో అందుబాటులో ఉన్నాయన్నారు. మా 23వ స్టోర్‌నుఅనంతపుర ప్రజలకు అందుబాటులోకి తేవడంసంతోషంగా ఉందని తెలిపారు.



# బోడిగాని దొడ్డి చిన్నారులకు బంగారు,వెండి పథకాలు

అందచేస్తున్న ఉపాధ్యాయుడు ఎల్ ఆర్ వెంకటరమణ



**అనంతపురం, ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** బుక్కరాయసముద్రం మండలం బోడిగాని దొడ్డి, ప్రాథమిక పాఠశాలచిన్నారులుబంగారు భవిష్యతకుచిత్రకళఎంతోతోడ్పాటుతుంది. అదేవిధంగా కళలలో రాణించినవారు. జీవితంలో ఉన్నత శిఖరాలుఅధిరోహించగలరని, ప్రధానో పాధ్యాయు డు శివయ్యఅన్నారు.శనివారం బుక్కరాయ సముద్రం మండలం బోడిగాని దొడ్డ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతులైన చిన్నారులకు బంగారు వెండి పథకాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నారులకు చిత్రకళ పోటీలలో పోటీలను అనం తపురంలోని రెయిన్ బోఆర్ట్‌స్కూల్‌వారు నిర్వ హించారుఈ సందర్భంగా పాఠశాల చిన్నా రులకు ఆర్ట్ స్కూల్ అధినేత ప్రభుత్వ ఉపాధ్యా యుడు ఎల్.ఆర్.వెంకటరమణచేతులమీదగా బంగారు, వెండి,పథకాలను చిన్నారులకు అందజేశారు.కార్యక్రమంలో క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ, గుంటూరు వారి స్వయక్త ఆధ్వర్యంలోజరిగింది.పాఠశాలఉపాధ్యాయ బృందం గాయత్రీ, శైలజ, అంజ లీదేవి, పరిమళ, రోటరీపురంకాంప్లెక్స్‌సి.ఆర్ఎం.టి రాము, ప్రదీప్, తల్లిదండ్రులుగ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈసందర్భంగాపాఠశాలఉపాధ్యాయులు బృందాన్నికి బుక్కరాయసముద్రం మండలం విద్యాధికారాల నవీదా, లింగానాయక్,శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు నీలకంఠా పురంనకు ప్రముఖ ప్రవచనకర్తలు శ్రీ గరికిపాటి నరసింహారావు రాక



**మడకశిర, ఫిబ్రవరి 07,మనంన్యూస్:** నేడు ఆదివారం దినదిన అభివృద్ధి చెందుతున్న ఆధ్యాత్మిక కేంద్రమైన నీలకంఠాపురంనకు ప్రాఖ్యత ప్రవచనకర్తలు శ్రీ గరికిపాటి నరసింహారావు వస్తున్నారని దేవస్థానములు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం దేవస్థానములు ప్రాంగణంలో సాయంత్రం 5-30 గంటలకు జరిగే ఆధ్యాత్మిక ప్రవచనాలు కార్యక్రమంలో శ్రీ గరికిపాటి నరసింహారావు వారి ప్రవచనాలు, ఉపన్యాసాలను ఆలకించాల్సిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా ఉంది. కావున భక్తులు, ప్రజలు సకుటుంబసపరివార సమేతంగా విచ్చేసి శ్రీ గరికిపాటి వారి ప్రవచనాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా దేవస్థానములు అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## రసాభాసగా సర్వసభ్య సమావేశం




**పెనుకొండ ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. ఈ సమావేశానికి ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించి పలు సమస్యలు చదివి వినిపించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి చదివి వినిపించారు. మండల వ్యాప్తంగా ఉన్న పలు పంచాయతీలలో చేసిన వర్కుల బిల్లులు చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని సర్పంచులు ఆగ్రహ వ్యక్తం చేశారు. పంచాయతీలలో చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోతే ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేస్తామని సర్పంచులు ఆగ్రహ వ్యక్తం చేశారు. అంతేకాక ఎంపీడీవో నరేష్ కృష్ణ చేసిన పనులకు బిల్లులు పెట్టకుండా నిర్లక్ష్యంవహిస్తున్నాడని, ఏకపక్షంగావ్యవహరించడం పద్ధతి కాదని సర్పంచులు ఆరోపిస్తూ, ఎంపీడీవో సమావేశానికి హాజరు కాకుండా వివిధ కారణాలు చెబుతూ డుమ్మా కొడుతున్నారని సర్పంచులు తెలిపారు. వివిధ కారణాలతో బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఇలాగే కొనసాగితే ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని సర్పంచులు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎర్రి స్వామి, మండల విద్యాధికారి రాఘవయ్య,ఏ పీ ఓ రఘుకృష్ణ రాజు,గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీనాథ్ గౌడ్, ఉపాధి హామీ ఎపిఓ సంజీవరెడ్డి,పశువైద్యాధికారి జాహ్నవి, మావటూరు సర్పంచ్ నాగరాజు, మునిమడుగు సర్పంచ్ అశ్వర్థనారాయణ, ఏఈఓ అశోక్, రెవిన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

**అనంతపురం, ఫిబ్రవరి 7 మనంన్యూస్** : సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గంనంబులపూలకుంటమండలంతిమ్మమ్మమర్రిమాను (గూటిబైలు) గ్రామంలో శ్రీ శ్రీ తిమ్మమాంబ బంధుగణ సేవా సమితి ఆధ్వర్యములో నిర్వహించిన ఆంధ్రబోజుడు విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిధులు లో ఒకరిగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ హాజరై విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. యుగ పురుషుడు ఆయన శ్రీకృష్ణదేవరాయలు విగ్రహావిష్కరణలో పాల్గొనడం పట్ల పత్తి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్,అన్నమయ్య,జిల్లా టీడీపీఅధ్యక్షులుసుగవాసి ప్రసాద్ డా. యం.ఆర్. జయరాం ధర్మాధికారులు, యోగినారేయణ మఠం,శ్రీ క్షేత్రం, కైవారం, కర్ణాటక నారాయణస్వామి రాయల్, రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు, బలిజ సంఘం బంధుగణ సభ్యులు ,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కమిటీల ఏర్పాటుతో బిజెపి మరింత బలోపేతం

### భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య






**అనంతపురం ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసి, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా అనంతపురం జిల్లాలో మహిళా మోర్చా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య అన్నారు. బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషీధ రాజు నాయకత్వంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆమోదంతో మహిళా మోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య అనంతపురం జిల్లా కమిటీని ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి అనంతపురం జిల్లా నుంచి మహిళా మోర్చా నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా అనంతపురం జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీని మరింత బలోపేతం చేయడం తమ ముందున్న లక్ష్యం అని అన్నారు. మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీల్లో చోటు దక్కిన ప్రతి ఒక్కరికి దగ్గుపాటి సౌభాగ్య పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.

## మండల కన్వీనర్ పాండు ప్రమాణ స్వీకారోత్సవంలో ఘనంగా సత్కరించిన టీడీపీ నాయకులు

**గార్లదిన్నె ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** మండల కన్వీనర్ పాండు ప్రమాణోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బండి కొండయ్య, లోనూరు డీలర్ నారాయణస్వామి పాల్గొని పాండును పూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి కొండయ్య మాట్లాడుతూ.. పార్టీ బలోపేతంలో మండల కన్వీనర్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, పాండు తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి, పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలపాలని ఆకాంక్షించారు.



## పరిధులు దాటి ఆర్ఎంపీలు వైద్య సేవలు... షోకాజ్ నోటీసులు..

### కలెక్టర్ ఆదేశాలతో తనిఖీలు..మందులు సీజ్..



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 7,మనం న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో ఆర్ఎంపి వైద్య సేవ కేంద్రాలను శనివారం ఆకస్మికంగా ఆర్డీవో మహేష్, డిఎస్పి హేమంత్ కుమార్, వైద్యులు సురేష్ నాయక్ లు మదీనా కాంప్లెక్స్ ముందు, ఎల్ పి సర్కిల్, బస్టాండు, ఎర్రగుంట, సిద్దయ్యగుట్ట కాలనీలో నిర్వహిస్తున్న క్లినిక్ లను తనిఖీ చేశారు. పట్టణంలోని 6 ఆర్ఎంపి క్లినిక్లను పరిశీలించగా చట్టవిరుద్ధంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించారు. వీటితోపాటు అధిక డోసు ఉన్న మందు బిల్లును అందిస్తున్నట్లు ఆ బృందం గుర్తించి సోకాస్ నోటీసులతోపాటు మందులను సీజ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అపరమ్మత్తంగా తనిఖీలు చేపట్టకపోవడంతో ఇలాంటివి వైద్య సేవలు పేదలకు అందుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి.. వాటిని అధిగమించివైద్యసేవలు...ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీలు కొందరు హద్దులు దాటుతున్నారు.. పేదల అవసరాన్ని ఆసరాగా తీసుకుంటున్నారు. వైద్య పట్టాలు పుచ్చుకున్న డాక్టర్లను మించి వైద్యం చేస్తున్నారు. పరిమితికి మించి యాంటీబయాటిక్స్ వాడుతున్నారు. చిన్న చిన్న రోగాలకు కూడా అధిక డోస్ ఇంజెక్షన్లు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కాసుల కోసం అధిక డోస్ కలి గిన మందులను రోగులకు ఇస్తూ జేబులు నింపుకొంటు న్నారు. నియంత్రించాల్సిన వైద్యశాఖ అధికారులు అడపాదడపా తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నా కఠినంగా వ్యవహరించడం లేదు. ధర్మవరండిప్యూటీడీఎంహెచ్విపరిధిలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, కనగానపల్లి, రామగిరి చెన్నై కొత్తపల్లి పరిధిలో సుమారు వెయ్యి మందికి పైగా ఆర్ఎంపీ వైద్యులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శ్రీ సత్య సాయి జిల్లావ్యాప్తంగా ఈ సంఖ్య సుమారు వేలలో ఉండొచ్చని అంచనా. ఆర్ఎంపీలు చేసే వైద్య సేవలు ఇవే...ప్రథమ చికిత్స కేంద్రాలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 వరకు తెరచి ఉంచుకోవచ్చు. c ప్రథమ చికిత్సతో పాటు గాయాలకు కట్టు కట్టడం, వ్యాధులు రాకుండా సలహాలు ఇవ్వడం, మెరుగైన వైద్యం చేయించుకోవాలంటే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లమని సూచించాలి. ఎలాంటి ద్రావణాలు, సూది మందులుఎక్కించకూడదు. ప్రసవాలు, గర్భస్రావాలుచేయకూడదు. శిశువులు,చిన్న పిల్లలకు వైద్యం చేయకూడదు. ఆక్సిజన్,నెబులైజర్ ఉపయోగించకూడదు. ప్రథమ చికిత్సా కేంద్రాల్లో మంచాలు, ఐవీస్టాండ్స్,ఆసుపత్రిలో పరికరాలు ఉంచకూడదు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు వైద్య సేవలు అందిస్తున్నారు. వారు చేసే వైద్యం వల్ల ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది.

## మర్డర్ కేసును చేదించిన పోలీసులు

### నలుగురు ముద్దాయిలు అరెస్ట్



**బొమ్మనహాల్ ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** మండలం లోని కొలగానహల్లి గ్రామ శివారున హత్య జరిగిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ,డిఎస్పి రవిబాబు (కళ్యాణదుర్గం) ఆదేశాల మేరకు రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో కేసును చేధించి ముద్దాయిలను, హత్య కు ఉపయోగించిన కొడవళ్లను అరెస్టు చేసినట్టు బొమ్మనహాల్ ఎస్సై నభి రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలగానహల్లి గ్రామానికి చెందిన కావలి మహీంద్రా తన తల్లీతో మృతుడు కావలి రమేష్ ఇంతకుమునుపు అక్రమ సంబంధం ఉన్నాడనే ఉద్దేశం తో మహీంద్రా తన పెద్ద నాన్న కుమారుడైన తిప్పేస్వామి తో చర్చించి అగ్రామము నుండి లింగదహాల్ గ్రామానికి వెళ్ళు ప్రధాన రహదారి వద్ద కాపల కాసి కొడవళ్ళ నరికి హత్య చేసినట్టు తెలిపారు. ఈ హత్య వెనుక అరెస్టు కాబడిన ముద్దాయిలతో పాటు మరికొంతమంది తో కలిసి కుట్ర పన్నినట్టు తెలిపారు. వీరిలో కణేకల్ మండలం కలేకుర్తి గ్రామానికి చెందిన బోయ రమేష్ అనే వ్యక్తి మృతుడిని హతమార్చేందుకు కిరాయి హంతకులతో హతమార్చెందుకు లేదా చంపే సమయం లో సహకరిస్తానని చెప్పాడు. కొలగనహల్లి హరిజన సోమశేఖర్ కు తెలిసిన పూజారి వద్ద కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గం జిల్లా మొలకళమూరు తాలూక సమీపంలో ఉన్నటువంటి వెంకటాపురం గ్రామానికి చెందిన పూజారి మరో పూజారి అని పరిచయం చేయించి చంపే విషయంలో ఎక్కడ ఏ విధంగా చంపాలి అనే పూజలు నిర్వహించి అక్కడే తాయత్తు తీసుకుని కుట్ర పన్నారు. ఏ1 ముద్దాయి అయిన కావలి మహీంద్రా కు సహకరించిన ఇంకా ఇద్దరి వ్యక్తులనుఅరెస్టుచేయాలి. అరెస్టుఅయిన ముద్దాయిల వివరాలు ఇలా కావలి మహీంద్రా తండ్రి శివరాజు, కావలి తిప్పయ్య తండ్రి వెంకటేశులు, బోయ రమేష్ తండ్రి కృష్ణ మూర్తి(కలేకుర్తి ), హరిజన సోమశేఖర్ తండ్రి లేట్ ఎల్లప్ప లను కణేకల్ క్రాస్‌లోని ఆర్డిటి ఆసుపత్రి వద్ద శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో రూరల్ సిఐ కె. వెంకటరమణ తన సిబ్బంది తో కలిసి అరెస్టు చేసి హత్యకుఉపయోగించిన కొడవళ్ళను స్వాదీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమం లో రూరల్ సిఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ రూ.750 కోట్లు దుర్వినియోగం

■ ఆస్తి రైతన్నది...పట్టాదార పుస్తకాలపై జగన్ బొమ్మ. ■ భూములు లాక్కునేందుకే జగన్ ప్రయత్నం.. ■ వైయస్సార్ పార్టీని 15 ఏళ్లు సమాధి చేస్తాం ■ క్యూఆర్ కోడ్‌తో భూమి వివరాల పారదర్శకత
■ సంపూర్ణ ఆస్తి హక్కులు కల్పించడమే కూటమి లక్ష్యం ■ అక్క చెల్లెమ్మలను తిడితే వారిని జగన్ ఓదార్చుతున్నారు.. ■ " మనభూమి.. మన హక్కు" కార్యక్రమంలో మంత్రి వెల్లడి



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 7, మనం న్యూస్ :** వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్య మంత్రి తాతలు..ముత్తాతలు... నుంచి వస్తున్న పూర్వీకుల ఆస్తులను రైతుల నుంచి కాజేసేందుకు జగన్మోహన్ రెడ్డి తన చిత్రాలను సర్వే రాళ్లపై చెక్కించడం... రైతులకు అందిస్తున్న పట్టాదార పుస్తకాలపై జగన్ బొమ్మ ముద్రించడానికి రూ 750 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. అని రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. శనివారం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలం రావులచెరువు రెవెన్యూ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మనభూమి మన హక్కు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తో పాటు తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో మహేష్ హాజరయ్యారు. ముందుగా కూటమి ప్రభుత్వ అభిమానులు తమ నాయకులు గ్రామములోకి ప్రవేశం చేయగానే గజమాలతో సత్కరించిపూలు చల్లుకుంటూ డప్పుల మధ్య ఊరేగింపుగా కార్యక్రమానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్డీవో మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వలె అన్నదాతలను మభ్యపెట్టి స్వంత ఆస్తులను కాజేయడానికి ప్రయత్నం చేసిందని ఎద్దేవా చేశారు.కానీప్రజలుఆప్రభుత్వానికిచరమగీతం పాడడంతో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సుపరిపాలనలో సంపూర్ణ హక్కులు కలిగిన రైతన్నలకు ఆస్తి మీద హక్కులు కల్పిస్తూ.. డిజిటల్ తరహాలో భూమి హక్కులు కల్పిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా 2019లో కరోనా వైరస్ వ్యాపించిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో వైరస్ నిర్మూల చేయడం జరిగింది. కానీ ఆంధ్ర రాష్ట్రంలో జగన్ వైరస్ ఐదేళ్లపాటు ప్రజలను పీడించిందన్నారు. కూటమి నాయకత్వంలో వైరస్ ను పారద్రోలారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల గ్రామాలలో ఎనిమిది లక్షల ఎకరాల భూములను వైయస్సార్ పార్టీ నిషేధ భూములుగా మార్పు చేసిందన్నారు. వాటన్నిటిని కూటమి ప్రభుత్వం సరిదిద్దుతుందన్నారు. వైయస్సార్ పార్టీ కాని వారి భూములను 10 ఎకరాలు ఉన్నప్పటికీ రికార్డుల్లో ఎకరా భూమిగా చూపించారని ఆరోపించారు. ప్రస్తుతం రికార్డ్ భూమి హక్కు కలిగిన ప్రతి రైతుకు రికార్డు ప్రకారం భూములు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 62 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దాదాపు 35 లక్షల పాసుపుస్తకాలు అందించామని, ఈ నెలలోనే మరో లక్ష 65 వేల పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.క్యూఆర్ కోడ్ పట్టాదార పాస్ పుస్తకం పై ముద్రించడంతో వారి భూమి వద్దకు క్యూఆర్ కోడ్ తీసుకెళ్తుందన్నారు. రీసర్వే టెక్నాలజీ, డ్రోన్లు, శాటిలైట్ వ్యవస్థలను వినియోగించి భూముల రీసర్వే నిర్వహిస్తూ, డిజిటలైజేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ద్వారా అర్హులైన ప్రతి వ్యక్తికి హక్కు పత్రాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాంకేతికంగా అన్ని రంగాలు అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి సంకల్పమని మంత్రి చెప్పారు. వైయస్సార్ పార్టీని ఇక 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం సమాధి చేస్తామన్నారు. కోట్ల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని మంత్రి వివరించారు.



**ఎవరబ్బ సొమ్మని.. పాసు పుస్తకాలపై మీ ఫోటోలు వేసుకున్నారు: పరిటాల శ్రీరామ్**

ఎవరబ్బ సొమ్మని ప్రజల ఆస్తులకు సంబంధించిన పత్రాలపై మీ ఫోటోలు వేసుకున్నారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ వైసీపీపై విమర్శలు చేశారు. గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములకే ఎసరు పెట్టారన్నారు. రీసర్వే పేరుతో లేని సమస్యలు సృష్టించి.. ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు. మన భూములపై మనకే హక్కులు ఉండాలి కానీ.. గత ప్రభుత్వంలో వారి తాతలు సంపాదించిన ఆస్తుల్లాగా.. ప్రజల పాసుపుస్తకాలపై వారి ఫోటోలు వేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితమైన రీసర్వే చేసి.. చాలా ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించారన్నారు. భవిష్యత్‌లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా రీసర్వే చేసిన సమయంలో అన్ని అంశాలు పొందుపరిచారన్నారు. ప్రజల ఆస్తులపై ఎవరికి హక్కులు ఉండవని స్పష్టంగా రాజముద్ర వేసి పాసుపుస్తకాలు అందజేస్తున్నారన్నారు. ఇంకా గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న వాటికి కోర్టులకు వెళ్లి సమస్యలను పరిష్కారంకాకుండాచేసుకోవద్దని సూచించారు. మరోవైపు రావులచెరువు సాగునీటి చెరువుకు ఇప్పటికే నీరందించేలా చేశామని.. ఇప్పుడు ఎర్రగుంటపల్లి, సంగాల చెరువులకు కూడా నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ చొరవ తీసుకుని చెరువులకు నీరు వచ్చేలా చూడాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా కచ్చితంగా నీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ..., మీ భూమి మీ హక్కు కార్యక్రమం రైతులకు నిజమైన న్యాయం చేకూర్చేలా, అత్యంత పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో



మన ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రైతుల భూముల హక్కులను కాపాడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రీ-సర్వే పేరుతో రైతుల భూములను కబ్జా చేయాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రీ-సర్వేలో రైతుల భూముల్లో నాటే రాళ్లపై, రైతులకు ఇచ్చే పాసుపుస్తకాలపై కూడా తన ఫోటో వేయించుకొని వ్యక్తిగత ప్రచారానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇది రైతుల పట్ల చూపిన నిర్లక్ష్యం,పైశాచికఆనందానికినిదర్శనమని వ్యాఖ్యానించారు. అయితే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అలాంటి స్వార్థ రాజకీయాలకు తావివ్వకుండా, రైతుల హక్కులను కాపాడే దిశగా మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రతి పొలాన్ని సర్వే చేసి, స్పష్టమైన హద్దులునిర్ణయించి,రైతులకు హద్దులు చూపించి, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను అందించడం ద్వారాభూవివాదాలకుశాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మాజీ జెడ్పి చైర్మన్ ఓబురెడ్డి, బీజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్, బీజెపి మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, రావులచెరువు చెన్నారెడ్డి, మీడియా అధికార ప్రతినిధి శ్రీనివాస్, మండల కన్వీనర్ లక్ష్మన్న, కార్యదర్శి భీమనేని విజయసారథి, వీఆర్వోలు,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో నకిలీల భరతం పట్టండి

- ఆరోగ్యం మంత్రికి ఏఐఎస్ బి విన్నపం

**అనంతపురం, ఫిబ్రవరి 7 మనంన్యూస్ :** అనంతపురం మెడికల్ కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీలో అనర్హులకు అందలం ఎక్కించారని, తక్షణం అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు ఏఐఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి వినతి తో విన్నవించారు. నిన్నటి రోజు మనం దినపత్రిక లో వచ్చిన "మంత్రివర్యా అవినీతి ల్యాబ్" అంటూ వచ్చినకథనాన్నికూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.. అప్పటి ఏవోగా పనిచేసిన ప్రస్తుత ఎ.డి సాయి గ్రేస్ కీలక పాత్ర పోషించారని, అప్కాస్ విలీన నియమాలను,డి.ఎంఈఆదేశాలు ఉల్లంఘన కాసులే లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల అధికారులు తీరును ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం పై నిరుద్యోగుల మండిపాట్లను కూడా వివరించారు. 2010లో విద్యార్హత సాధించిన ఓబులేసు అనే ఉద్యోగికి , 2007 లోనే ఉద్యోగం కల్పించారనీ, అనంత నిరుద్యోగులను పక్కనబెట్టి తెలంగాణ రాష్ట్ర వాసి అయిన మూర్తి అనే వ్యక్తికి ఉద్యోగం కల్పించడం, అప్పటి నియమాలు ఉల్లంఘించి స్థానికులకు కాకుండా ఇతర వ్యక్తులకు ఉద్యోగం కల్పించడం పై నిరుద్యోగులుతీవ్రఅసహనం వ్యక్తం చేస్తున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2019 లో స్పష్టంగా అప్కాస్ విలీనంలో చేసే ప్రక్రియలో వీరిని గుర్తించి కూడా చర్యలు తీసుకోకుండా కాసులకు కక్కుర్తి పడి లక్షల నగదు వసూలు చేసి అప్పటి ఏవోగా విధులు నిర్వహించిన సాయి గ్రేస్ ప్రస్తుత ఏ.డిగా ఉన్నఅధికారిణి అని అనుమానాలు వ్యక్తం చేశారు. విషయంబయటకు రాకుండా నోట్ ఫైల్స్ మాయం చేసే ప్రయత్నం కూడా చేశారని, రోస్టర్ పాయింట్లు, అప్కాస్ విలీనం నియమాలు ఉల్లంఘించి అప్కాస్‌లోకిమెర్జింగ్,హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘన.



ఇదే విషయంలో ఇతర జిల్లాలలో ఉద్యోగుల తొలగింపు.. అనంతలో కొనసాగింపు. డీఎం ఈ ఆదేశాలు ఉల్లంఘన.అధికారులను , జిల్లా కలెక్టర్ నుసైతం బురిడీ కొట్టించి నియామకాలు, అప్కాస్ విలీనం చేయడం పై భారీ స్థాయిలో అక్రమాలు రూ, లక్షల్లో ముడుపులు, నకిలీ ఉద్యోగుల కు ఆర్డర్ కాపీ లు లేవని తెలిసిందన్నారు. వీటిపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో నిరుద్యోగుల తరుపున అఖిల భారత విద్యార్థి బ్లాక్ పోరాడుతుందని స్పష్టంగా తెలియజేశారు.

# శ్రీకృష్ణదేవరాయుల విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు, కార్యకర్తలు



**కదిరి, ఫిబ్రవరి 07.(మనంన్యూస్):** కదిరి నియోజకవర్గంలోని నంబుల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను (గూటిబైలు) గ్రామంలో శ్రీ శ్రీ తిమ్మమాంబ బంధుగణ సేవా సమితి ఆధ్వర్యములో నిర్వహించిన ఆంధ్ర భోజుడు,సాహితీ సమరాంగణ సార్వభౌముడు, విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవమునకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరై విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని శ్రీ కృష్ణ దేవరాయల వారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. నాతో పాటు అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్, దావ యం.ఆర్. జయరాం, ధర్మాధికారులు యోగినారేయణ మఠం,శ్రీ క్షేత్రం, కైవారం, కర్ణాటక నారాయణస్వామి, రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు,బలిజ సంఘం బంధుగణ సభ్యులు ,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

**లేపాక్షి ఫిబ్రవరి07 మనం న్యూస్ :** స్థానిక నవోదయ విద్యాలయం నందు శనివారం రోజున జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది అని ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్షల్లో ఇంటర్ పరీక్షకు 1210 మంది ఆన్లైన్ నందు నమోదు చేసుకోగా 1020మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా,9వ తరగతి ప్రవేశం కొరకు 828 మంది విద్యార్థులు ఆన్లైన్ నందు నమోదు చేసుకోగా 500మంది విద్యార్థులు హాజరయ్యారు అని జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ తెలిపారు.



# రైతుల సంక్షేమం కోసం చిత్త శుద్ధి తో పనిచేయండి

**-సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేద్దాం...**
**-సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**పుట్టపర్తి ఫిబ్రవరి 7 మనంన్యూస్:** రైతుల సంక్షేమం కోసం కలసికట్టుగా సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు పని చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.పుట్టపర్తి సహకార సొసైటీ కార్యాలయంలో శనివారం సొసైటీ అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి రైతులకు అండగా నిలవాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో బాధ్యతతో అప్పగించిన పదవి బాధ్యతలను రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సంస్థ ద్వారా రైతులకు సహాయం అందించేలా అధికారులు, పాలకవర్గ సభ్యులు చిత్త శుద్ధి తో తమ బాధ్యతలు నిర్వహించాలని ప్రత్యేకంగా కోరారు.సహకార సంస్థ కే మైలురాయిగా నిలవాలనీ ,మీ పదవులకు వన్నె తీసుకొని రావాలని కోరారు.భవిష్యత్ లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి మీరు ప్రధాన పాత్ర పోషిస్తారని కోరుకొంటున్నాను. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహకార సంఘ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి సి అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి , డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్ ,బ్యాంకు సీఈఓ సురేఖ రాణి, డీసీఓ కృష్ణా నాయక్ ,రిటైర్డ్ సీఈఓ నరసింహారెడ్డి ,సహకార సొసైటీ అధ్యక్షులు వెంకట్రాముడు, గోపాల్ రెడ్డి, తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, విజయకుమార్ , చెన్నకేశవులు ,బ్యాంకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్సీ, డీఏ బకాయిలు చెల్లించాలి

**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం**
**- ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యకు వినతి పత్రం.**

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 07:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్య నారాయణ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వి.బి.భాస్కర్ రెడ్డి అధ్యక్షతన హిందూపురం నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు కలిసి ఉమ్మడిగా రావలసిన పి అర్ సి, డి ఏ లు సరెండర్ లీవులు, రావాల్సిన 35 వేల కోట్ల బకాయిల గురించి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్, జిల్లా అధ్యక్షులు వి. బి. భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామాంజినేయులు,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ లోకేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీదేవి, వెంకటేశులు, అశోక్, స్టేట్ ప్రెసిడెంట్ జగదీష్, ట్రెజరర్ హర్షద్, వైస్ ప్రెసిడెంట్లు శ్రీరాములు రియాజ్ సల్మాన్ తాలూకా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ సమగ్ర సర్వేకు సహకరించండి

**ఎంపిడిఓ దామోదరమ్మ.**



**హిందూపురం ఫిబ్రవరి 7 మనం న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు సచివాలయం సిబ్బందికి సహకరించాలని చేసుకోవాలని ఎంపిడిఓ దామోదరమ్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.హిందూపురము మండల ప్రజానీకానికి ఓ మనవి చేస్తూ మీ సచివాలయం సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ప్రజలందరూ స్వచ్ఛందంగా సమగ్ర కుటుంభ సర్వే చేయించుకోగలరని సూచించారు. మీరు అందుబాటులో లేకపోయినట్లయితే మీ సచివాలయానికి వెళ్ళి మీ సచివాలయం సిబ్బంది వద్ద మీ కుటుంబము యొక్క సమగ్ర కుటుంబము సర్వే చేయించుకోవాలన్నారు. పై సర్వే ఆధారంగా భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ ఫ్యామిలీ కార్డు ను మంజూరు చేయనుంది. ఇక అన్నీ సంక్షేమ పథకాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డు మాత్రమే ప్రామాణికం కానుందని తప్పని సరిగా పై సమగ్ర కుటుంబ సర్వే చేయించుకొని మీ వివరాలను సరిచేసుకోవాలని ప్రజలందరిని కోరడమైనదని ఎంపిడిఓ దామోదరమ్మ కోరారు.

# ఇంటి దగ్గర ఫోన్ చూస్తూ సర్వే చేస్తున్న సర్వేయం

**శెట్టూరు ఫిబ్రవరి 7. మనం న్యూస్ :** శెట్టూరు మండలం అనంపల్లి గ్రామంలో ఒక సర్వేయర్ అగ్రవర్ణాల వారితో చేతులు కలిపి వారికి సపోర్ట్ చేస్తూ దళితులకు మోసం చేస్తున్నారు. అవతల పార్టీ వాళ్లకు నోటీసులు ఇవ్వకుండా కేవలం దళితులకు మాత్రమే నోటీసులు ఇచ్చారని సర్వే చేసే ప్లేస్ దగ్గరికి అవతల పార్టీ వాళ్లు రాలేదని కేవలం ఎవరికైతే నోటీసులు ఇచ్చారు వారిని మాత్రమే పిలిపించారు. సర్వే కూడా ఇంటిదగ్గర లాప్టాప్ చూసి సర్వే చేయకుండా తూ తూ మంత్రంగా ఇంత వస్తుంది అక్కడి వరకు ఉంది అని చెప్పాడన్నారు. ఉన్నతాధికారులు సర్వే చేయమని ఒక సర్వాయర్ని పంపిస్తే ఆ సర్వేయర్ సర్వే చేయకుండా చూపుతున్నాడని తమకు అన్యాయం జరుగుతుందని బాధితులు వాపోతున్నారు. అనుశీపల్లి గ్రామంలో కుల సంఘాల వాళ్ళు కలిసి దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించారు.



## జిల్లాలో పట్టణ సేవలు, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణలో

# గణనీయమైన మెరుగుదల తీసుకురావాలి

**-జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్,...**



**పుట్టపర్తి ఫిబ్రవరి 7 మనం న్యూస్:** జిల్లాలో గృహనిర్మాణం, పట్టణ మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, అక్షర ఆంధ్ర కార్యక్రమం, రైతు బజార్లు మరియు ఎన్జిటి ఆదేశాల అమలుపై జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల పనితీరును సమగ్రంగా సమీక్షించారు.ఎన్జిటి ఆదేశాల మేరకు జిల్లాలో 100 శాతం డోర్-టు-డోర్ చెత్త సేకరణ, మూలస్థాయిలో వ్యర్థాల వేరు చేయడం, రోజువారీ శాస్త్రీయ ప్రాసెసింగ్ తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్యంపై ప్రజాభిప్రాయం ఆశించిన స్థాయిలో లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, క్యూఆర్ కోడ్ ఆధారిత ఫీడ్బ్యాక్ వ్యవస్థను విస్తృతంగా అమలు చేసి ప్రజల స్పందనను సేకరించాలని సూచించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛందుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, 24 గంటల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మునిసిపాలిటీలో రైతు బజార్లను నెలాఖరులోపు కార్యాచరణలోకి తీసుకురావాలని తెలిపారు.జిల్లాలో టీ ఐ డి సి వో



కింద 4 యు ఎల్ బి లకు 4,176 ఇళ్లు మంజూరైనట్లు పేర్కొంటూ, లబ్ధిదారుల డేటాను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని, గృహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని మునిసిపాలిటీల్లో వీధిదీపాలు, తాగునీరు, రహదారులు, పారిశుధ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు."ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. డేటా ఖచ్చితత్వం, పారదర్శకతలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించం" అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, డీఈఈ (పబ్లిక్ హెల్త్ ఇంజినీర్), టిఐడిసిఒ అధికారులు పాల్గొన్నారు.

# ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ

**గుత్తి, ఫిబ్రవరి 07 (మనం న్యూస్):** గుత్తి మండలం తొండపాడు గ్రామంలో శ్రీ శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి తొండపాడు గ్రామస్తులు, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రంగనాథ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తర్వాత రిబ్బన్ కత్తిరించి రాష్ట్ర స్థాయి రాతిదూలం లాగుడు పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు





శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రాచీన సంప్రదాయాలను కొనసాగిస్తూ తొండపాడు గ్రామంలో ఈ తరహా పోటీల నిర్వహణ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం ఆనందంగా ఉందని తెలిపారు.పోటీల్లో విజయం సాధించిన జట్లకు మొదటి బహుమతిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఒక లక్షా వెయ్యినూట పదహారు రూపాయలు (రూ.1,01,116) నగదు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తొండపాడు గ్రామ ప్రజలు, గుత్తి పట్టణం మరియు గుంతకల్ నియోజకవర్గానికి చెందిన కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా భద్రత పై విస్తృత అవగాహన...

**– జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్...**



**పుట్టపర్తి ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు. "మహిళా, బాలికల భద్రత లక్ష్యంగా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలనుపోలీస్ అధికారులు శనివారం గ్రామాలు, కాలనీలను, పాఠశాలలను సందర్శించి గ్రామసభలు నిర్వహించి మహిళలు, యువతులు, బాలికలతో మాట్లాడి వారి భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.భారతీయ న్యాయ సంహిత లోని ముఖ్యమైన చట్టాలు, శిక్షల వివరాలు, వాటి ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీస్ సహాయం తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని,అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని, వ్యక్తిగత



వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు.

మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎదురయ్యే ప్రమాదాలను అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా సైబర్ సెల్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు లేదా సైబర్ మోసాల సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు:

డయల్ -112 అత్యవసర పోలీస్ సహాయం

1091 -- మహిళలపై వేధింపులు

181 -- గృహ హింస, మహిళా సహాయం

1098 -- చైల్డ్ లైన్ (పిల్లల రక్షణ)

1930 -- సైబర్ నేరాల టోల్ ఫ్రీ నంబర్

సైబర్ మిత్ర -- సైబర్ అవగాహన, సహాయం

మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందించిన కందికుంట

**కదిరి,ఫ్రిబ్రవరి 07(మనం న్యూస్):** కదిరి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు మరియు పట్టణానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 57,96,755.00 /- యాభై ఏడు లక్షల తొంబైఆరువేల ఏడు వందల యాభై అయిదు రూపాయల చెక్కులను కదిరి పట్టణం ఆర్‌డబి వసతిగృహం నందు శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ శనివారం స్వయంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కదిరి నియోజవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 410 మందికి గాను 3,58,94,050 /- మూడు కోట్ల యాభై ఎనిమిది లక్షల తొంబై నాలుగు వేల యాభై రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.



## స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఎక్కువ మంది ఆసక్తి.

**నంబుల పూలకుంట ఫిబ్రవరి 7 మనం న్యూస్:** ఈసారి మండల కేంద్రం స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

రాబోయే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయడానికి ఎక్కువ మంది పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు, కొంతమంది అయితే అధికార ,ప్రతిపక్ష, నుంచి కూడా ఎక్కువమంది పోటీకి సిద్ధంగా ఉన్నారు కొద్దిమంది వారికి సానుకూలంగా లేకుంటే వారి సహకారం లేకుండా స్వయంగా పోటీ చేయడానికి కూడా సిద్ధమవుతున్నారు. ఎందుకో ఈసారి స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ఇంత ఎక్కువగా మంది శ్రద్ధ చూపుతున్నారు అనే విషయంలో అర్థం కాని పరిస్థితిగా ఉన్నది. కూటమి ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధికి ఎక్కువ నిధుల కేటాయిస్తారా లేదా సోలార్ పవర్ ప్రాజెక్టు సి ఎస్ ఆర్ నిధులు ఎక్కువ ఉన్నాయా లేక కేంద్ర ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తారా అన్నట్లుగా ఉన్నది ఈసారి ఓసి బిసి అభ్యర్థులే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని మండల ప్రజల నుంచి ఈ విషయాలు ఎక్కువగా వినపడుతున్నాయి.

### బ్రిలియంట్ స్కూల్‌లో

# శ్రీ చైతన్య ఉచిత విద్య ప్రవేశ పరీక్ష

**ఎంపికైన విద్యార్థులకు ఉచితంగా ఐఐటీ--జేఈఈ శిక్షణ**

**నల్లచెరువు ఫిబ్రవరి 07 మనం న్యూస్ :** విద్యార్థుల్లో పోటీ పరీక్షలపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఆదివారం స్థానిక బ్రిలియంట్ స్కూల్‌లో ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారంమధ్యాహ్నం 2 గంటలకు ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఐఐటీ, జేఈఈ తదితర జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సంబంధించి విజయవాడలోని శ్రీ చైతన్య క్యాంపస్‌లో పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.

నాలుగో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులను కోరింది. బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులే కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న ఏ పాఠశాల విద్యార్థులైన ఈ ప్రవేశ పరీక్షలలో పాల్గొనవచ్చునని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అరుదైన అవకాశాన్ని కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పరీక్షకు హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు సహకరించి తమ పిల్లలను పరీక్షకు పంపాలని బ్రిలియంట్ స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ కార్తీక్ విజ్ఞప్తి చేశారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు... ఆర్ఎంపీ కేంద్రాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

**– ప్రథమ చికిత్సకే పరిమితం కావాలని హెచ్చరిక**

**నల్లచెరువు, ఫిబ్రవరి 07 మనం న్యూస్ :**

మండల కేంద్రంలోని ఆర్ఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్) కేంద్రాలపై శనివారం మండల అధికారులు విరుచుకుపడ్డారు. మండల వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య, తహసీల్దార్ రవి నాయక్ , పోలీస్ సిబ్బంది కలిసి మండల కేంద్రంలోని ఆర్ఎంపి క్లినిక్కుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వైద్య సేవలు,అనుమతి పత్రాలు,బోర్డుల ప్రదర్శనను క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీల్లో భాగంగా ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం అవుతున్నారా? లేదా? అనే అంశంపై అధికారులు ఆరా తీశారు. నిబంధనలకు విరుద్ధంగా రోగులకు ఇంజెక్షన్లు వేయడం, సెలైన్లు ఎక్కించడం,అల్లోపతి మందులు సూచించడం వంటి చర్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆర్ఎంపీలు ప్రభుత్వ నిబంధనలలోబడి ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్ఎంపి కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై ఎలాంటి సడలింపు ఉండదని హెచ్చరించారు.అనుమతులు లేకుండా కేంద్రాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో పాల్గొన్న తహసిల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా వైద్యం చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అధికారుల ఆకస్మిక తనిఖీలతో మండలంలోని ఆర్ఎంపీ నిర్వాహకుల్లో కలకలం రేగింది.ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా మున్ముందు కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.కార్యక్రమంలో మండల వైద్యాధికారులు,రెవిన్యూ అధికారులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించిన బ్లూమూన్ అధినేత శివశంకర్**

**కదిరి, ఫ్రిబ్రవరి07(మనంన్యూస్):** పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి వినతిపత్రం వినతిపత్రం అందజేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రటరీ శివశంకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే బకాయిలను విడుదల చేయాలని ఎమ్మెల్యేను కోరిన సెక్రటరీ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన పెండింగ్ ఫీజు



రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని శనివారం కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రెటరీ శివశంకర్ కలిసి వినతి పత్రం శనివారం అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లా కార్యదర్శి శివ శంకర్ గారు మాట్లాడుతూ గత,ప్రస్తుత ప్రభుత్వాలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని కళాశాలలో పనిచేసే సిబ్బంది వారి కుటుంబాలు కూడా సంస్థలపై ఆధారపడి ఉంటాయన్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు సంవత్సరాలకు సంబంధించి కేవలం ఒకటిన్నర క్వార్టర్స్ ఫీజు రియంబర్స్మెంట్ మాత్రమే విడుదల అయ్యిందని ఇంకా ఆరున్నర క్వార్టర్స్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని దీంతో కళాశాలలను నడపలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్లు, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభి రాముడిని దర్శించుకున్న పద్మశ్రీ గరికపాటి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం టౌన్ ఫిబ్రవరి 07 మనం న్యూస్:** గరికపాటి ని, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు గరికపాటి కి తీర్థ ప్రసాదాలు అందించి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కళ్యాణదుర్గం పట్టణం కోటలో వెలసిన అతిపురాతన దేవాలయం శ్రీ పట్టాభి రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు పుష్ప యాగంతో పాటు నియోజకవర్గ ప్రజలకు మరింత ఆధ్యాత్మికతను అందించాలనే సంకల్పంతో కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో జ్ఞాన సరస్వతి, శతావధాని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నర్సింహారావు ప్రవచనాల కార్యక్రమం నిర్వహిస్తుండగా ముందుగా గరికపాటి పట్టాభి రాముడిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తో కలసి రాగ ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి మహిమాన్వితుడైన పట్టాభి రాముడిని దర్శించుకోగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వామి వారి చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు.





## ఆర్ఎంపీ క్లినిక్ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

**అమడగూరు, ఫిబ్రవరి 07 మనం న్యూస్:** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ప్రవేట్ ప్రాథమిక ఆరోగ్య క్లినిక్ లను మండల అధికారులు తనిఖీ చేశారు. మండల వైద్య అధికారిని అపర్ణ, తహసీల్దార్ రామనాథ్ రెడ్డి, ఎస్సై గోపాల్ కృష్ణ ఆర్.ఎం.పీ క్లినిక్ లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఎలాంటి ఇంజక్షన్స్ వేయకూడదు అన్నారు.అలాగే బాటిల్స్ పెట్టకూడదు అని సూచనలు ఇచ్చారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

**- హిందూపురం ప్రాంతం నుండి 110 మంది హజ్ యాత్రికులు .**
**- హజ్ యాత్ర పరమ పవిత్రం**
**- ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య.**

**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి 07.:** హజ్ యాత్ర ప్రతి ముస్లిం సోదరునికి అత్యంత పవిత్రమైనదని జీవితంలో ఒక్కసారి అయినా ముస్లిం ముస్లిం సోదరులు మక్కాను సందర్శించ వలసి ఉంటుందని జిల్లా నుండి మక్కా సందర్శించే యాత్రీకుల ఈ యాత్ర క్షేమ దాయకం కావాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య కోరారు. ఉమ్మడి రాష్ట్రం హైదరాబాద్ లో హజ్ భవనం కట్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే నని ముస్లింలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ వారి శ్రేయస్సు కోరే పార్టీ అని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఎ బాలాజీ పేర్కొన్నారు. జిల్లా నుండి 161 మంది యాత్రకులు యున్నారని అందులో హిందూపురం ప్రాంతం నుండే 110 మంది వున్నారని నిర్వాహకులు తెలిపారు.యాత్రకులు విదేశీ పర్యటనలో ఆయాదేశాల కు సంబంధించిన నియమ నిభందనలు పాటించాలని ఆరోగ్య సమస్యలుంటే ఇక్కడే తెలియజేయాలని, జిల్లా వైద్యశాఖధికారులు డా.ఫరోజా బేగం, డా మంజువాణి,డా. సురేషబాబు,డా. కే సి కె నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైద్యులు కిరణ్మయి మీజబామర్యం, ఉషారాణి హజ్ కమిటీ నుండి శైక్ నూరుద్దీన్ డైమాండ్ బాబా, ఇర్షాద్, వైద్యసిబ్బంది వన్నప్ప, ముస్తఫా, రమేష్, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు

## సర్పంచుల బాయ్ కాట్ నడుమ సజావుగా మండల సర్వసభ్య సమావేశం

**పరిగి (మనం న్యూస్) ఫిబ్రవరి 07:** స్థానిక నియోజకవర్గం పరిధిలో పరిగి మండల పరిషత్ సమావేశము శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సవితాప్రభాకర్ అధ్యక్షతన సజావుగా జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశంనకు మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పట్ల రెడ్డప్ప చదివి వినిపించారు.ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పట్ల ఆయా శాఖలకు సంబందించిన అధికారులు వివరించారు. మండలంలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఇవ్వడం లేదని ఎంపీటీసీలు ధ్వజ మెత్తారు.కోడిగుడ్డు, చికెన్, తగినంత కూరగాయలు వాడడం లేదని జెడ్పీటీసీ శ్రీరాములు తెలిపారు.గ్రామ పంచాయతీ అభివృద్ధిలో సర్పంచుల ప్రమేయం లేకుండానే పనులు చేపడుతున్నారని సర్పంచులు బాయ్ కాట్ చేశారు.వెలుగు సమైక్య సంఘం సభ్యులు తీసుకొన్న లోన్ లు కొంత మంది సభ్యులు చెల్లించక పోవడంతో మిగిలిన సభ్యులపై భారం పడుతున్నట్లు ఇందుకు వెలుగు అధికారులు, సిబ్బంది సమన్వయ లోపమే అని సభ్యులు మండి పడ్డారు.ఈ సమావేశమునకు జెడ్పీటిసి శ్రీరాములు ,వైస్ ఎంపీపీ వేదవతి తహసిల్దార్ హసీనా సుల్తానా ,సూపర్ండెంట్ అశ్వత్థ, సిడిపిఓ తరపున లలిత, పంచాయతీ కార్యదర్శులు అరుణ, అన్ని శాఖల అధికారులు,మండల స్థాయి అధికారులు గ్రామ స్థాయి పంచాయితీ డెవలప్మెంట్ అధికారులు ఎంపీటీసీలు తదితరులు హాజరయ్యారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన సేవల కోసం నిధులు కేటాయించండి

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు**



**కళ్యాణదుర్గం టౌన్ ఫిబ్రవరి 07 మనం న్యూస్:** ఆగిన గ్రామీణ వైద్యశాలలను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించండి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని మెరుగైన సేవల కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించాలని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చాలా చోట్ల ఆసుపత్రి భవన నిర్మాణాలు ఆగిపోయాయని వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించి మారుమూల ప్రాంతాలలో కూడా వైద్య సేవలు అందేలా చూడాలని అనంతపురం పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కలసి విన్నవించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ..తప్పకుండా అవసరమైన నిధులు మజూరు చేసి వైద్యం సేవలు అందేలా చూస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి హామి ఇచ్చారు.



## జైన్ పాఠశాలలో కరాటీ బెల్ట్ టెస్ట్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు

**కదిరి, ఫ్రిబ్రవరి 07(మనంన్యూస్):** కదిరి పట్టణంలోని జైన్ పాఠశాల ఆవరణంలో జరిగిన కరాటే బెల్ట్ టెస్ట్ పరీక్ష కార్యక్రమంలో కరాటే మాస్టర్ 5 థ్ డాన్ బ్లాక్ బెల్ట్ మాస్టర్ షాకీర్ ఆధ్వర్యంలో శనివారం ఈ బెల్ట్ టెస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్, ఉప ప్రధానోపాధ్యాయులు ఫారుక్ భాషా, కోఆర్డినేటర్ బాలాజీ పాల్గొన్నారు. అనంతరం కరాటే వలన కలుగు లాభాలను,ఉపయోగాలను ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు విద్యార్థులకు తెలియజేసారు కరాటే వలన ఆత్మరక్షణ,ఆత్మ విశ్వాసం,ఆత్మ ధైర్యం,శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం,మేధాశక్తిని పెంపొందించే విధంగా ఆపద వచ్చినప్పుడు మనల్ని మనం కాపాడుకునే విధంగా కరాటే ఉపయోగపడు తుందని చదువుతో పాటు కరాటే కూడా మనకు చాలా అవసరమని కరాటే క్రీడా స్కూల్ గేమ్స్ లో ఉందని 2025-26 సంవత్సరం స్కూల్ గేమ్స్ లో జైన్ పాఠశాల నుండి షేక్ మోమిన్ రిహాన్ జాతీయ స్థాయిలో పాల్గొన్నాడని కరాటే క్రీడా వలన మనకు స్పోర్ట్ కోటాలో కూడా మనకు మరెన్నో అవకాశాలు ఉన్నాయి అని కరాటే గురించి వాటిలోని లాభాల గురించి విద్యార్థులకు తెలియజేసారు. కలర్ బెల్ట్స్,సీనియర్ బ్రౌన్ బెల్ట్స్ పరీక్షలో మొత్తం 60 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులైనారు వారి వివరాలు వైట్ బెల్ట్ నుండి ఎల్లో బెల్ట్ కి 27 మంది ఉత్తీర్ణులు కాగా,ఎల్లో బెల్ట్ నుండి ఆరెంజ్ బెల్ట్ కి 14 మంది ఉత్తీర్ణులు కాగా, ఆరెంజ్ బెల్ట్ నుండి గ్రీన్ బెల్ట్ కి 12 మంది ఉత్తీర్ణులు కాగా, గ్రీన్ బెల్ట్ నుండి బ్లూ బెల్ట్ కి 5 మంది ఉత్తీర్ణులు కాగా, పర్పుల్ బెల్ట్ నుండి బ్రౌన్ డాన్ 4 కి 1 విద్యార్థి ఉత్తీర్ణులు కాగా, బ్రౌన్ బెల్ట్ డాన్ 4 నుండి బ్రౌన్ బెల్ట్ డాన్ 3 కి ఒకరు ఉత్తీర్ణులైనారు . ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ షాకీర్ కి, కోచ్ చాందిని కి విద్యార్థిని విద్యార్థులకు, అభినందనలు తెలియజేశారు.

## కన్నుల పండుగగా శ్రీదేవి భూదేవి సమేత గద్దెరాళ్ల తిమ్మప్ప స్వామి కళ్యాణోత్సవం.

**గుత్తి ఫిబ్రవరి 07 ( మనం న్యూస్)**



గుత్తి మండలం బసినేపల్లి గ్రామ సమీపంలోని కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత గద్దె రాళ్ల తిమ్మప్ప స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జామున స్వామివారికి అభిషేకం నిర్వహించి, సుగంధ ద్రవ్యాలు, పుష్పాలతో స్వామివారిని అత్యంత సుందరంగా అలంకరించారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## బాధితులకు చెక్కుల పంపిణీ.



**హిందూపురం (మనం న్యూస్) ఫిబ్రవరి :**శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కార్యాలయం నందు నియోజకవర్గంలోని 80 మందికి రూ.45 లక్షల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు,బాలాజీ,వీరయ్య మరియు పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ మరియు నాయకులు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు రాము, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ నారాయణరెడ్డి , చిలమత్తూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, లేపాక్షి మండల అధ్యక్షులు అభిరామ్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, అమర్నాథ్, మారుతి ప్రసాద్, సర్పంచ్ మంజు, తెలుగు యువత అధ్యక్షులు భార్గవ్,అమీన్ ,ఐ టీడీపీ అనిల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయానికి ఇద్దరని సిబ్బందిని నియమించండి.

**-సమస్యల పరిష్కారానికి ప్రజలు తీవ్ర ఇక్కట్లు. -నిజవళ్ళిలో 8 మంది సిబ్బంది. -జంబగుంపలలో ఆరుగురు సిబ్బంది**




**కుందుర్పి, ఫిబ్రవరి 7, మనంన్యూస్:** మండల పరిధిలోని జంబుగుంపల గ్రామ సచివాలయంకు ఇద్దరు సిబ్బందిని తాత్కాలికంగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఓ,ఆనందు అధికారిను ఆ గ్రామస్తులు పలువురు కోరారు. ఆ గ్రామ సచివాలయంలో కేవలం 6 మంది సిబ్బంది కలరు. దీంతో గ్రామ సచివాలయ సమస్యలు పరిష్కరించుకోవాలంటే అధికారులు ఇద్దరు కొరతతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడాని, తీవ్ర ఇక్కట్లు తప్ప లేదని ఆ పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారం సచివాలయ పరిధిలో 28 క్లస్టర్లు కలవు .ఈ గ్రామ పంచాయతీలోని కొలిమిపాలెం ,అప్పాజీపాలెం, జంబగుంపల ,కెంచంపల్లి, కలిగులిమి ఐదు గ్రామాలు కలవు. అయితే సచివాలయ సమస్యలు పరిష్కారానికి ఇద్దరు సిబ్బంది లేకపోగా సమస్యల పరిష్కారం పట్ల ఆలస్యం అవుతుందని ప్రజల ఆందోళన చెందుతున్నారు. పౌరులకు కులం, ఆదాయ, రేషన్ కార్డులు మార్పులు చేర్పులు, జనన,మరణ సర్టిఫికెట్ లు ఇలా ఎన్నో సమస్యలు సచివాలయం ద్వారా సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది. కనీసం వేరే పంచాయతీ నుంచి అయిన ఇద్దరిని ఈ సచివాలయానికి తాత్కాలికంగా నియమించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆ గ్రామాల ప్రజల ఆకాంక్షించారు. ప్రస్తుతం నిజవళ్ళి సచివాలయంలో 8 మంది సిబ్బందిని కలరు. ఇక్కడ ఎన్,వెంకటం పల్లి ,నిజవళ్ళి రెండు గ్రామాలు కలవు. ఇక్కడ సచివాలయ పరిధిలో 12 క్లస్టర్లు మాత్రమే కలవన్నారు. కనీసం చిన్నపంచాయితీ నుంచి పెద్ద పంచాయతీలోకి ఇద్దరు తీసుకునేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలిని పౌరులు కోరారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ....

**- పదవ తరగతిలోప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే లాగా ప్రతి ఉపాధ్యాయుడు, కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి ఫిబ్రవరి 7 మనం న్యూస్:** వంద రోజుల శిక్షణా కార్యక్రమం లో భాగంగా శనివారం పుట్టపర్తి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పదవ తరగతికి సంబంధించిన కొంతమంది విద్యార్థుల నోట్స్ లను పరిశీలించారు. కొంతమంది విద్యార్థులను ప్రత్యేకంగా పిలిపించుకొని శనివారం జరుగుతున్న గణిత సబ్జెక్టుపై కొన్ని ప్రాథమిక అంశాల పట్ల వారి అవగాహనను పరిశీలించారు. తరచుగా పాఠశాలకు గైర్హాజరైన



విద్యార్థుల వివరాలను తెలుసుకొని , వారినందరినీ ఇకమీదట తప్పనిసరిగా హాజరయ్యేటట్లు చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎవరైనా అనివార్య కారణాలవల్ల పాఠశాలకు హాజరు కానట్లయితే, వారిని సమీప హాస్టల్లకు అనుసంధానించవలసిందిగా సూచించారు. పదవ తరగతి సంబంధించి ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే లాగా ప్రతి ఉపాధ్యాయుడు, కృషి చేయాలని ఆదేశించారు. ఈ పాఠశాలను కలెక్టర్ దత్తత తీసుకొని ఉన్నందువల్ల, తదుపరి పర్యవేక్షణ నాటికి హాజరు 100 శాతం ఉండాలని, విద్యార్థులందరూ తదుపరి నిర్వహించబోయే పరీక్షలలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థులందరికీ సూచించారు.

# కుటుంబ సర్వేను పరిశీలించిన డిప్యూటీ సీఈవో

**గాండ్లపెంట, ఫిబ్రవరి 7(మనం న్యూస్) :**ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేదించాల్సిందిగా జిల్లా డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మసీదు వీధిలో చేపడుతున్న కుటుంబ సర్వేను శనివారం సాయంత్రం డిప్యూటీ సీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంతవరకు కుటుంబ సర్వే ఏ మేరకు చేశారన్న విషయంపై ఆరా తీశారు. ముఖ్యంగా కుటుంబ సభ్యుల వివరాలు సేకరించడం వేగవంతం చేయాల్సిందిగా సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 30 శాతం కుటుంబ సర్వే చేపట్టినట్లు డిప్యూటీ సీఈవో తెలియజేశారు. ముఖ్యంగా సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ కుటుంబ సర్వేను లక్ష్యాన్ని పూర్తి చేయాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పద్మజ, ఊర్మిళ భాష తదితరులు పాల్గొన్నారు.



# మనం న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్



గుత్తి, ఫిబ్రవరి 07 మనం న్యూస్: తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్‌ను మనం న్యూస్ పేపర్ రిపోర్టర్ మర్యాదపూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలసి, మనం న్యూస్ పేపర్ క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. జితేంద్ర గౌడ్ మనం న్యూస్ పేపర్ సేవలను అభినందించారు. ప్రజలకు నిష్పక్షపాతంగా వార్తలను అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మనం న్యూస్ పేపర్ ప్రజా సమస్యలపై గళమెత్తుతూ ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు**



**కళ్యాణదుర్గం టౌన్ ఫిబ్రవరి 07 మనంన్యూస్ :** పేద ప్రజలకు ఎల్లప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా గొప్ప మనసున్న మనిషని ఎక్కడా కూడా పేద ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో మేము ఇక్కడ నుంచి పంపే ప్రతి ఒక్క అప్లికేషన్ కూడా వెనక్కి పంపకుండా ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 43 మంది బాధితులకు దాదాపు 32.60 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు.

# సింహ గర్జన సభను జయప్రదం చేయండి

**పుట్టపర్తి ఫిబ్రవరి 7 మనంన్యూస్:** ఫిబ్రవరి 22న జరిగే బీసీ సింహ గర్జన మహాసభన విజయవంతం చేయాలని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ విజయవాడ - గుంటూరు హైవే పక్కన నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా కల పూలే -అంబేద్కర్-కర్పూరి ప్రాంగణంలో మహాసభ జరుగుతుందని, శ్రీ సత్యసాయి జిల్లా నుంచి బిసి బహుజన సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన, సామాజిక న్యాయం, ఐక్యత కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలో జిల్లాకు చెందిన ప్రజలు, యువత, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పిఎస్సి కమిటీ సభ్యులు రమేష్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ చనగంటి సాంబమూర్తి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుమ్మర గిరిబాబు, కటారి చంద్రశేఖర్ యాదవ్, రమేష్, కణంపల్లి లక్ష్మయ్య యాదవ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెరవేరిన కల 100శాతం గ్రాస్ శాలరీ

**-కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఏ పి పి ఎమ్ సేవా, ఏపి కో సేవా కాంట్రాక్ట్ ఉద్యోగులు**
**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం**



**పుట్టపర్తి ఫిబ్రవరి 7 మనం న్యూస్:** వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వర్తిస్తున్నటువంటి 1560 మంది కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లకు 100శాతం గ్రాస్ శాలరీ అమలు చేయడం జరిగింది. శనివారం స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయం ఆవరణంలో ఏపి పిఎమ్ సేవా, ఏ పి కో సేవా ఆధ్వర్యంలో కాంట్రాక్టు, రెగ్యులర్ అయిన ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపి పి ఎమ్ సేవా,ఏపి కో సేవా రాష్ట్ర అధ్యక్షులు లంకా మనికాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2023 సెప్టెంబర్‌లో ఆరోగ్య శాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100శాతం గ్రాస్ శాలరీ జారీ చేస్తూ జీవో నెంబర్ 167 ఇవ్వడం జరిగింది. అయితే అప్పట్లో అమలుకు నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం అప్పుడు అమలుకు నోచుకోని నూరు శాతం గ్రాస్ శాలరీని అమలు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అమలుకు నోచుకోని 100శాతం గ్రాస్ శాలరీ ని 2023 సెప్టెంబర్ నుండి అమలు చేస్తున్నట్లు జనవరి 2026న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తర్వులతో వైద్య ఆరోగ్య శాఖలోని హెల్త్ అసిస్టెంట్లు, ఫారం సిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, పలువురు ఏఎన్ఎంలు లబ్ధి పొందనున్నారు. కాంట్రాక్ట్ లో విధులు నిర్వహించే మరి కొంతమంది ఉద్యోగులను ఉమ్మడి హైకోర్టు తీర్పు మేరకు తొలగించడం జరిగింది. అనంతరం వారు హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో వారికి అనుకూలంగా కూటమి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేయడంతో దీనితో సుప్రీంకోర్టు తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించడంతో ప్రభుత్వం విధుల్లో కి తీసుకోవడం జరిగింది. అయితే ఉమ్మడి హైకోర్టు తీర్పు మేరకు మరి కొంతమంది విధుల నుండి తొలగించబడి విధుల్లో కొనసాగలేదు ,వారిని విధుల్లోకి తీసుకోవాలని వైద్య శాఖ మంత్రి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీరం రమేష్ కరుణాకర్ రెడ్డి, మస్తాన్వలి వాసుదేవ రెడ్డి,చెన్నకేశవరెడ్డి, అన్సర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



# అక్షరాంధ్ర కేంద్రాన్ని సందర్శించిన మండల అధికారులు

**కొత్తచెరువు ఫిబ్రవరి 7 మనం న్యూస్:**
కొత్తచెరువు, విజయనగర కాలనీ లో అక్షరాంధ్ర (వయోజన విద్యా) కేంద్రాన్ని మండల స్థాయి అధికారులు శనివారం సందర్శించారు. ఈ సందర్శనలో మండల ఎంపీడీవో నటరాజ్, ఏపీఎం నారాయణమ్మ, అక్షరాంధ్ర సూపర్వైజర్,సుధాకర్ తో పాటు గ్రామ ఐక్య సంఘ అధికారులు పాల్గొన్నారు. అధికారులు కేంద్రంలో జరుగుతున్న బోధనా కార్యక్రమాలను పరిశీలించి, అభ్యాసకులతో మాట్లాడారు. వయోజన విద్య ద్వారా అక్షరాస్యత సాధించడం మాత్రమే కాకుండా, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అవగాహన వంటి అంశాల్లో కూడా అభ్యాసకులు నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. అక్షరాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు స్థానిక సంస్థలు, వాలంటీర్ ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అందరూ సహకరించాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.౦ శిక్షణ కార్యక్రమం

**శెట్టూరు ఫిబ్రవరి 7 మనం న్యూస్ :** జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా విద్యాంజలి 2.౦ శిక్షణ కార్యక్రమమును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెట్టూరు నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాలకు అవసరమైన భౌతిక వనరులు మరియు మానవ వనరులు సమకూర్చుకోవడం కోసం సమాజంను భాగస్వామ్యం చేసి పాఠశాల సర్వతో ముఖాభివృద్ధి సాధించడం ముఖ్య ఉద్దేశమని, జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన మండల విద్యాధికారి2 శ్రీమతి వాణి దేవి గారు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్ , మండల రిసోర్స్ పర్సన్ మురళి , పాఠశాల చైర్మన్ తిప్పే స్వామి ,అంగన్ రామచంద్ర మండల స్థాయిలో ఉన్నటువంటి ప్రధానోపాధ్యాయులందరికీ విద్యాంజలి 2.౦ శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 1 శ్రీ శ్రీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

